


12 వసంతాల ప్రస్థానం

2లో

# ప్రగతి పథంలో తెలంగాణ

అటు అభివృద్ధి... ఇటు సంక్షేమం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్


# వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 3, జూన్ 2026 | 16 పేజీలు





# అభివృద్ధి పథంలో తెలంగాణ

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లు లాంటివి

రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుపేదను గుర్తిస్తాం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని చేస్తాం

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో నడపడానికి తీవ్ర కృషి చేస్తున్నామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ పేర్కొన్నారు జగిత్యాల కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ , పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ జిల్లా ప్రగతి సందేశం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అజరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే ఖితెలంగాణ రైజింగ్ 2047ఖి అన్నారు ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించాం అన్నారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం : ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో మార్చి 06,2026 నుంచి జూన్ 12, 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోంది అన్నారు పర్యావరణం వంటి పది అంశాలతో కూడిన ఈ కార్యక్రమాలను అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాము అన్నారు మహిళా ఆర్థిక సాధికారత:రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు ఋణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు 783 కోట్ల 70 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగింది. వడ్డీ మాఫీ కింద 202526 ఆర్థిక సంవత్సరానికి 793 కోట్ల 74 లక్షల వడ్డీ మాఫీ నిధులను అందించడం జరిగింది. స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 80 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది, స్వశక్తి సంఘాల సభ్యులతో బస్సులు కొనుగోలు చేసి ఆర్.టి.సి అద్దె ఒప్పందం, కోరుట్లలో పెట్రోల్ బంక్, సారంగాపూర్ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.202526 యాసంగి కాలానికి 141 కొనుగోళ్ల కేంద్రాల్లో 15 వేల 302 రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి 292 కోట్లు, రైతుల ఖాతాలో నేరుగా జమ చేశాం. ఒక లక్షా 18 వేల 448 యూనిఫాం లను కుట్టించే విధంగా ప్రణాళికలు చేయడం జరిగింది. 5 కోట్ల రూపాయల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరుగుతున్నది అన్నారు. దివ్యాంగులకు రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు, ల్యాప్ టాప్ లు, బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు, హైబ్రిడ్ వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్ళు, వంద శాతం సబ్సిడీ, ఆర్థిక పునరావాస పథకం కింద 16 లక్షల 50 వేల రూపాయలు, వృద్ధుల సంక్షేమం కొరకు 50 పడకల ప్రభుత్వ వయోవృద్ధుల సదనాన్ని ఒక కోటి 25 లక్షల వ్యయంతో నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లుప్రతి పేదవాడి కళ సొంత ఇల్లు. ఈ సొంత ఇంటి కళను సాకారం చేసేందుకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, దరఖాస్తు చేసుకున్న 10 వేల 860 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే 7 వేల 745 ఇండ్ల నిర్మాణాలలో ఒక వెయ్యి 274 ఇండ్లు పూర్తి కాబడినవి. దీనికి గాను 202 కోట్ల 53 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా యాసంగి 202526 గాను 2 లక్షల 30 వేల 14 మంది రైతులకు 166 కోట్ల 16 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది.రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో మరణించిన రైతు కుటుంబాలకు 5 వేల 424 మంది 271 కోట్ల 2 లక్షల రూపాయల ఆర్థిక చేయూత కల్పించడం జరిగింది.రైతులకు రైతు ముంగిట్లోకి వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది. ఇందుకు గాను జిల్లాలో ఎంపిక చేసిన 64 గ్రామాలలో ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్.పి అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆర్.డి.ఓ లు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అర్ధరాత్రి అక్రమ రవాణా..!

అనుమతులు లేకుండా మట్టి దందా

చోద్యం చూస్తున్న అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం తిమ్మాపూర్ ఆశీ రెడ్డిపల్లె గ్రామాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి పూట అక్రమంగా మట్టిని తరలించడం జరిగింది,మట్టి రవాణాకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో టిప్పర్ యజమానులు ప్రైవేట్ పనులకు జెసిపి ఏర్పాటు చేసి ఆది, సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్ల వారుజాము దాకా మట్టిని తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు, పగటిపూట మట్టిని తరలిస్తే పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టుకొని జరిమానాలు విధిస్తారని భావించిన టిప్పర్ యజమానులు రాత్రిపూట మట్టి తరలింపుకు పూనుకుంటున్నారు, ఆశీరెడ్డిపల్లె తిమ్మా పూర్ గ్రామాలలో గత కొద్ది రోజుల నుండి అక్రమ మట్టి వ్యాపారం జరుగుతుందని ఆ



గ్రామస్తులు తెలిపారు, ఈ విషయమైనా రెవెన్యూ అధికారులను వివరణ కోరగా రాత్రిపూట మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాపై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది.





12 వసంతాల ప్రస్థానం

# ప్రగతి పథంలో తెలంగాణ

## అటు అభివృద్ధి... ఇటు సంక్షేమం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎన్నో త్యాగాలు, ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు 12 సంవత్సరాల విజయ వంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,జెండా ఆవిష్కరించారు... అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఆయన వివరించారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణను విజయవంతంగా అమలు చేశాము.జిల్లాలోని 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కార ప్రక్రియ చేపట్టగా, అధికారులు 2,913 ఫైళ్లను పూర్తి చేశారు.మెగా జాబ్ మేళా ద్వారా 78 కంపెనీలు పాల్గొని 292 మంది యువతకు ఉద్యోగాలు కల్పించాయి.జిల్లాలో మహిళలు 7 కోట్ల 39 లక్షల సార్లు ఉచితంగా ప్రయాణించారు, రూ.334 కోట్ల లబ్ధి చేకూరింది. 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల సిలిండర్లను అందించారు. దీనికోసం ప్రభుత్వం రూ.29.78 కోట్లు చెల్లించింది. జిల్లాలో 1.41 లక్షల మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ జరుగుతోంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే 1,73,627 మంది వినియోగదారులకు ప్రభుత్వం జీరో బిల్లులు జారీ చేసింది.దీంతో రూ.153 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరింది.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

గత యాసంగి సీజన్‌లో 1,93,544 మంది రైతుల ఖాతాల్లో రూ.143. 35 కోట్లు జమ అయ్యాయి.చనిపోయిన 267 మంది రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.13.35 కోట్ల పరిహారం అందించారు. ఈ రబీ సీజన్‌లో 319 కేంద్రాల ద్వారా 2,90,885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.554 కోట్లను రైతుల ఖాతాల్లో వేశారు. అలాగే 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేశారు. పేదల సొంతింటి కల కోసం జిల్లాలో 10,114 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఇందులో 7,076 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా, 2,081 మంది లబ్ధిదారులు ఇప్పటికే గృహప్రవేశం చేసి నివసిస్తున్నారు. జిల్లాలో కొత్తగా 45,920 రేషన్ కార్డులు మంజూరు చేశారు. 96,775 మంది కొత్త సభ్యులను చేర్చారు.జిల్లావ్యాప్తంగా 3,20,320 కుటుంబాలకు ప్రతి నెలా 6,021 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నము. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ప్రతి నెలా 600 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నాము. ఈ విద్యాసంవత్సరం ఎస్.ఎస్.సి పరీక్షల్లో జిల్లా 98.57శాతం ఉత్తీర్ణత సాధించింది.చిన్న పిల్లల కోసం జిల్లాలో ఈ ఏడాది 58 ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తున్నారు.29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ అందించారు.1,836 మందికి కళ్యాణలక్ష్మి, 458 మందికి షాదీ ముబారక్ కింద రూ.1,00,116 చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందించింది. గత రెండున్నర ఏళ్లలో జిల్లాలోని 38 నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా 52,116 మందికి ఉచిత ఆపరేషన్లు చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.139 కోట్లు ఖర్చు చేసింది. అంగన్ వాడీ 777 కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు, 46,069 మంది పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నారు. తెలంగాణ రైజింగ్2047 దిశానిర్దేశక పత్రంతో రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీసులకు, ఉద్యమకారులకు, పాత్రికేయులకు,జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిష్టాత్మకమైన పోలీస్ పథకాలకు 35 మంది ఎంపిక



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పోలీస్ పతకాలకు ఎంపికైన 35 మంది పోలీస్ అధికారులను అభినందించి, పతకాలను అందజేసిన జిల్లా ఎస్పీ. అశోక్ కుమార్ పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉత్కృష్ట , అతి ఉత్కృష్ట, సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 35 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న అధికారులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు.ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు.ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రాములు ,పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఆశయాల సాధనకు మరో పోరాటం

కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ దీక్ష, ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, ఆ ఆశయాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ శ్రేణులు మరో ప్రజా పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. పుష్పగుచ్ఛాలు సమర్పించి తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.అనంతరం నిర్వహించిన సభలో కోరుకంటి చందర్ మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రం



గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్దానాల ఆధారంగా అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.తెలంగాణ ప్రజల ప్రయోజనాల పరిరక్షణ, అమరవీరుల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య, కార్పొరేటర్ కర్క పద్మజ, నడిపెల్లి మురళీధర్‌రావు, బొడ్డు రవీందర్, మారుతి, కవితా సరోజిని, నీరటి శ్రీనివాస్, వకుళ, గుర్రం పద్మ, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, చింటూ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి మండలానికి రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలల మంజూరు

మండల విద్యాధికారి సరస్వతి



**జూలపల్లి, ప్రభాతవార్త:**
2026-27 విద్యా సంవత్సరానికి గాను జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామం నుండి ఎంపీపీ ఎస్ పెద్దాపూర్, కాచాపూర్ గ్రామం నుండి ఎంపి యూపీఎస్ కాచాపూర్ మొదలగు రెండు గ్రామాల్లోని రెండు పాఠశాలకు ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరు కావడం జరిగిందని మండల విద్యాధికారిని కె. సరస్వతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో నూతనంగా రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు కావడం జరిగిందని అదే విధంగా ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ప్రభుత్వం పాఠశాలకు అనుగుణంగా ప్రీ ప్రైమరీ పాఠశాలను కూడా మంజూరు చేస్తున్నాయి.కొత్తగా ఏర్పాటు కాబోతున్న పాఠశాలకు ఒక బోధకురాలు,ఒక వ్యక్తి నియమించాల్సి ఉంది.మిడ్ డే మిల్స్ ఇవ్వబడతాయి.ఆటపాటలతో జరుగుతుంది పేర్కొన్నారు.దీనికి ప్రత్యేకత ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులకు కూడా యూనిఫార్మ్స్ బ్రేక్ఫాస్ట్ అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన చేయబడుతుంది.పాఠశాలకు అవసరమైన బోధనోపకరణాలు,ఆట వస్తువులు,అదనపు తరగతి గదులు త్వరలో మంజూరు అవుతాయి.మన మండలంలోని రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించవలసినదిగా మండలంలోని ప్రజలను కోరుచున్నాను.ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోపరుచుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఫ్యాన్లు అందజేసిన సర్పంచ్

**ఓదెల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఓదెల మండలం జగదంబ సెంటర్ లో మంగళవారం గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, హరిపురంలో సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు, వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఓదెలలో ఏఎంసి మాజీ డైరెక్టర్లు బుద్దే కుమారస్వామి, బోడకుంట నరేష్,మాజీ ఉపసర్పంచ్ తీర్థల కుమారస్వామి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజ్ రమేష్ , బోగె సదానందం, ఆలయ మాజీ డైరెక్టర్లు చింతం వెంకటస్వామి, చింతమొగిలి, గడ్డం శ్యామ్, సూత్రాల శ్రావణ్, రేగుల రాజేశం, కొండ్ర రవి బోడకుంట నాగరాజు అల్లం తిరుపతి, వంగ అనిల్ హరిపురం సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు గోపరపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్ గౌడ కులస్తులకు 7 వేల రూపాయల విలువగల నాలుగు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు తోట ఐలయ్య గౌడ్ కాసరపు ఐలయ్య ముప్పు రాకేష్ మాటూరి మహేందర్ ఆసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు




## ఉపాధి కోసం వెళ్లి యువకుడి మృత్యువాత

పచ్చునూర్ లో విషాదం..

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో దాసరాపు కార్తీక్( 23) అనే యువకుడు హుస్నాబాద్ లోని ఎల్లమ్మ చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు మంగళవారం గ్రామస్తులు తెలిపారు. పచ్చునూర్ గ్రామానికి చెందిన దాసరపు శోభ సదానందం దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు కార్తీక్ ఇటీవల డిగ్రీ పూర్తి చేసి వేసవికాలం సెలవు ల్లో ఉపాధి కోసం హుస్నాబాద్ కు స్నేహితులతో కలిసి వెళ్ళాడు. ఎల్లమ్మ చెరువులో కార్తీక్ ప్రమాదవశాత్తుపడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## అమరవీరుల బలిదానాల పునాదులపైనే సిద్ధించిన తెలంగాణ

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మలయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
అమరవీరుల బలిదానాల పునాదులపైనే తెలంగాణ సిద్ధించిందని



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అరవై ఏళ్ల ప్రజల కల సాకారమైన వేళ, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ జోహార్లు అర్పించారు. నాడు వందలాది మంది విద్యార్థులు, యువకులు ఉమ్మడి రాష్ట్రంలో చేసిన బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరికను గుర్తించి ఆనాడు సోనియాగాంధీ ఆదేశాల మేరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని కొనియాడారు. అదే ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వి+, ఎమ్మెల్యే విజయ రమణా రావు సహకారంతో పట్టణ ప్రజలకు మరింత మెరుగైన పాలన, మౌలిక వసతులు అందించేందుకు తమ మున్సిపల్ కౌన్సిల్ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు మొలుగూరి కమల్, కొమ్ము సుధాకర్, తోట ఫణింద్ర, పస్తము లక్షి ్మ, దొడ్డుపల్లి జగదీష్, ఏంఎ నదీమ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ భూషణవేణి సురేష్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో కమ్మునూరు గ్రామం

అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ తోట శ్రీనివాస్ నిర్విరామ కృషి

**బీర్ పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కమ్మునూరు గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలనే ఏకైక లక్ష ్యంతో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ నిర్విరామంగా కృషి చేస్తున్నారు. నిరంతరం గ్రామ ప్రగతి కోసం తపిస్తూ, పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా తాజాగా గ్రామంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పోచమ్మ గుడి చుట్టుపక్కల రక్షణ కోసం పరారీ గోడ (కంపౌండ్ వాల్) నిర్మించాలని సంకల్పించారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలయ చుట్టుగోడ నిర్మాణానికి జేసీబీతో పునాది తవ్వకం పనులను ప్రారంభించారు.గ్రామంలో ఏ చిన్న పని జరిగినా కార్యాలయంకే పరిమితం కాకుండా, సర్పంచ్ తోట శ్రీనివాస్ ప్రతిరోజు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూస్తూ, గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ శైలిపై కమ్మునూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తాం**

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 13వ వార్డుకు చెందిన మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కల్లూరు రోడ్డులో గల గడి స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావులతో కలిసి పాల్గొని చీరల పంపిణిని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ముఖ్యంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ ఇందిరమ్మ హౌసింగ్ మహిళా శక్తి బృందాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల కోసం పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అవసరమైన భూమిని అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం ప్రత్యేక భవన నిర్మాణాలు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం త్వరలో చేపట్టబోతుందన్నారు మహిళల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలు ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్లు రేంజర్ల కళ్యాణి, సొగ్రాబి, నాయకులు సంగ లింగం, నజ్జు, ఏ ఆర్ అక్బర్, చిట్మెల్లి రంజిత్ గుప్తా, ఎంబేరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కథలాపూర్ ప్రభాతవార్త.

కథలాపూర్ మండలంలో మంగళవారం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ . కార్యాలయం పోలీస్ స్టేషన్. మండల పరిషత్. ఎంఈఓ కార్యాలయం . ఏవో కార్యాలయం అరుణోదయ మండల సమాఖ్య. తోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో జెండాలను ఎగరవేశారు మార్కెట్ కమిటీ లో చైర్మన్ పూంధ్ర నారాయణ రెడ్డి జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో అన్ని పార్టీల నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో తహసిల్దార్ రమేష్. ఎంపీడీవో శంకర్. ఎంఈఓ లోకిని శ్రీనివాస్. ఎంఎస్ అధ్యక్షురాలు సుమలత. ఏపిఎం రాజయ్య. అన్ని పార్టీల నాయకులు కాయతి. నాగరాజు మామిడిపల్లి రవీందర్.మల్యాల మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రి ప్రైమరీ తరగతుల భోధనకు ఇన్స్రక్టర్ల, ఆయాల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని, మండల్ పరిషత్ ప్రాథమిక నందు ఇన్స్రక్టర్, మండల పరిషత్ నాగులపేట, పైడిమడుగు, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ధర్మారం నందు ఇన్స్రక్టర్, ఆయా ల నియమకానికై దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ జూన్ 3 వ తారీఖు నుండి 6 వ తారీఖు వరకు ఉంటుందని ఇన్స్రక్టర్ పోస్టుకు ఇంటర్ లేదా తత్సమాన అర్హత ప్రీ ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్న వారికి, స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఆయా పోస్టు నకు 7 వతరగతి పాస్, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని అభ్యర్థులు ఆటేస్టెడ్ పత్రాలతో, ఒరిజినల్ సర్టిఫికెట్లతో మండల వనరుల కేంద్రంలో బి.సి కాలనీ నందు అప్లై చేసుకోవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం కోరారు. ఇన్స్రక్టర్ కు గౌరవ వేతనం 8వేలు, ఆయాకు వేతనం 6వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## 10వ తరగతిలో ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని ఈదుల లింగంపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు విద్యా రంగంలో విశేష ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. గ్రామ ఉప సర్పంచ్ లోక సుమలత-రవీందర్ రెడ్డి దంపతుల కుమార్తె లోక జాహ్నవి, ఏనుగు రఘుపతి రెడ్డి కుమారుడు ఏనుగు హనిష్ రెడ్డి పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందడం గ్రామస్తులు హర్షం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కలిసి విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ పుప్పాల కొమరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ వంగ వెంకటేశం, కాంగ్రెస్ నాయకుడు ఎడమల రాజేందర్, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.



## మహిళా బోధకులు, ఆయాల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలో నూతనంగా మంజూరయిన ఎంపీపీస్ పోరుమల్ల, కొండాపూర్, తొంబర్ రావుపేట ప్రాథమిక పాఠశాలలో బోధకులు 3, ఆయాలు 3 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఆకుల లక్ష్మీనర్సయ్య తెలిపారు. బోధకులకు ఇంటర్ మీడియట్, ఆయాలకు 7 వ తరగతి పాసైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధకులకు 8000, ఆయాలకు 6000 వేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు 6 తేదీ లోపు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఊరురా ఎగిరిన జాతీయ జెండా

మేడిపల్లి, ప్రభాతవార్త :




మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో జెండా ఎగరేసి అమరవీరులకు జోహార్లపించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియమాల కోసం 1969 తొలి ఉద్యమం 2001 నుండి జరిగిన మలి ఉద్యమంలో అమరులయిన దాదాపు 1200 మంది విద్యార్థుల, ఉద్యమకారుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు అర్పించారు. భాషా, యాస , సంస్కృతి పైన జరిగిన అవమానాలు, తెలంగాణ ఆవిర్భావం వరకు జరిగిన పోరాటాలను గుర్తుచేశారు. మండల కేంద్రం లోని బీజేపీ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల సురేష్ జాతీయ జండా ఎగురవేసి నివాళులుఅర్పించారు. మండల అధికారులు,మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, తో పాటు పిఎ సి ఎస్ చెర్మన్ రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్, దశరథరెడ్డి, అభిలాష్ ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరనలు**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర ఆలయ సమీపంలో కస్తూరి లక్ష్మీనారాయణలతో పాటు ఆర్డీవో, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఆర్సి లతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత**

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు కోఆప్షన్, సభ్యులు ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ కృషి చేస్తున్నది అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రెంజర్ల కళ్యాణి, సోగ్రబి, దాసరి సునీత, జాల మాధవి, సొరుపాక రమాదేవి, మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్, సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 02, ప్రభాతవార్త:



నిర్మల్ జిల్లాలో మంగళవారం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్‌లో వేడుక జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన ముఖ్య వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తోందన్నారు. పేదలకు ఎన్నో పథకాలు అందుతున్నాయని, జిల్లా మరింత అభివృద్ధి చెందేలా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఒ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు మాస్టర్ మైండ్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## - కలెక్టర్ కె.హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త :

విద్యాశాఖ ఆధ్వర్యంలో గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ గూగుల్ మీట్ ఆన్లైన్ తరగతులను పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మాస్టర్ మైండ్స్ ఆన్లైన్ తరగతుల సమన్వయకర్తలు, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, ధర్మపురి వెంకటేశ్వర్లు లతో కలిసి మాస్టర్ మైండ్స్ ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి రోజు



ఉదయం 4.45 గంటల నుండి నిర్వహిస్తున్న ఆన్లైన్ తరగతులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. ఈ నెల 11 నుండి ఆన్లైన్ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాలోని పదో తరగతి విద్యార్థులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు

నస్పూర్, జూన్ 2, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య లతో కలిసి హాజరై హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సందేశాన్ని అందించారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తుందని, రైతులు, మహిళల సంక్షేమాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య, వైద్య రంగాల బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కొరకు సకల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మంజూరైన మోటారు సైకిళ్ళు, ల్యాప్ టాప్ లు, వీల్ చైర్లు ఇతరత్ర అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకాంక్షల తెలంగాణ ఇంకా దూరమే

గోదావరిఖని,ప్రభాత వార్త:

సకల జనుల సమ్మె, విద్యార్థులు, ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అయితే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ నాయకులు విమర్శించారు. సామాజిక, ఆర్థిక తెలంగాణ సాధన కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణ సాధన కోసం 1969 ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు వేలాది మంది పోరాడారని, వందలాది మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రత్యేక తెలంగాణకు మద్దతుగా తీర్మానం చేయించడంతో పాటు ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు.రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా నిరుద్యోగులు, యువత, సాధారణ ప్రజల ఆశలు పూర్తిగా నెరవేరలేదని విమర్శించారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో సాగిన ఉద్యమ ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల భారంలోకి నెట్టిందని ఆరోపించారు. సీపీఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మార్కాపురి సూర్యతో పాటు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పానల్ బోర్డు ఏర్పాటు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చిగురుమామిడి మండలం లంబాడిపల్లి ప్రాథమిక పాఠశాల లో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో లంబాడిపల్లి గ్రామ ఉద్యోగ, దాతల సహాయ సహకారాలతో లక్ష రూపాయల విలువ గల ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డును మండల విద్యాధికారిని జయప్రద మేడమ్, జడ్ పి హెచ్ ఎస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం డి ఇర్షద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ,ఉప సర్పంచ్ నక్క ఓదెలు, పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి పద్మావతి,ఎస్ డి సి కమిటీ చైర్మన్ భార్గవ్ రాముడు అడ్వైజర్ కమిటీ మెంబర్ ధర్మేందర్ ఐరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ,పాఠశాల అభివృద్ధి కోసం వారి వంతు సహాయ సహకారాలు అందించిన దాతలు, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లింగారెడ్డి, మురళి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఏడిఈ, ఈఎల్‌పి రాజు



**మానకొండూర్, ప్రభాతవార్త:**మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అల్గునూర్ డివిజన్ ఏడిఈ, ఈ ఎల్ పి రాజు అధికారులకు సూచించారు.ఇటీవల కురిసిన భారీ వర్షం, గాలి బీభత్సవనికి మండలంలోని లింగాపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూరు గ్రామాలలో విరిగి విద్యుత్ స్తంభాలను క్షేత్రస్థాయిలో ఏ డి ఈ రాజు మండల విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ వెల్ది గ్రామంలోని నర్సరీ కేంద్రంలో వందలాది మొక్కలు ఎండిపోతున్నాయని గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ సమాచారం మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామంలో నర్సరీ కేంద్రానికి తక్షణమే ఐదు స్తంభాలను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అకాల వర్షంతో పలు గ్రామాలలో చాలా నష్టం చేకూరిందని, గ్రామ ప్రజలు రైతులు ఆందోళన చెందవద్దని పంట సాగుకు సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, విద్యుత్ శాఖ ఏ ఈ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వార్డు సభ్యులు రేవన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో వైభవంగా,నిర్వహించారు.అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ,తెలంగాణ సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా అధికారులు,ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు.తహసీల్దార్ కార్యాలయం, రాముడు ఎంపీడీవో కార్యాలయం లో దివ్యదర్శనరావు,పోలీస్ స్టేషన్ ఎస్ వెంకటేష్, మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కేంద్ర సహాయ సహకార పరపతి సంఘం చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించినఅమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జనవేన సదయ్య మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెట్ పల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలాగే బిజెపి కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఆయా పట్టణ అధ్యక్షులు, చైర్మన్లు జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరిపారు. మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న నేపథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధి కోసం మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జువ్వాడి భవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌లో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు అజయ్, బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, మహేష్, అజీమ్, రమేష్, ముఖీం, మాధవ రెడ్డి, గజం రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ధ్యావన్‌పెల్లి రాజారాం, పిప్పెర రాజేష్, నాగభూషణం, రాజగోపాల్, జాకీర్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, నాయిని సురేష్, షేక్ మహ్మద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీజేపీ నేతలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాలు, మరెన్నో ఆత్మబలిదానాలు, సకల జనుల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రజల బతుకు, భాష, సంస్కృతి అభివృద్ధి కోసం ఏర్పడిన ఈ రాష్ట్రం సాధనలో అనేక మంది యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్ కోయల్కర్ లింగేశ్వర్, కుడుకారపు కిషోర్, జంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, లోలపు అనిల్, పాసికంటి శ్రీనివాస్, కొయ్యల లక్ష్మణ్, తల్లోజి భాస్కర్, మద్దెల లావణ్య, సోమిడి సునీత, కొలెపు శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, కలాల రాజారెడ్డి, రమేష్ యాదవ్, గుండవేని శేఖర్, నూనె క్రాంతి, తోకల సత్యనారాయణ, రాంపల్లి రఘుపతి, గుండు మోహన్, గుంటుక హనుమాన్లు, అంబల జగన్, సంకు ప్రసాద్, సుంకే అశోక్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో... మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది, దడువాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## విద్య జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం

**బాసర ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన 42మంది విద్యార్థులకు సన్మానం.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో విద్య జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన 42 మంది విద్యార్థులకు పట్టణంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం అభినందన సభ నిర్వహించి, ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశి, విద్యార్థుల విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం అని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించడం గొప్ప విజయమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత అవకాశాలకు నాంది అన్నారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిపాలనాధి కారులని, సమాజాభి వృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి అని ఎమ్మెల్యే సంజయ్ ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకుని, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, విద్యార్థుల విజయాలతో కోరుట్ల నియోజకవర్గానికి మరింత మంచి పేరు రావాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహా పంక్తి భోజనం చేసి, విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ కనక తార, ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అవయవ దానం అభినందనీయం

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శ.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో మృతి చెందినా..అవయవ దానం చేయడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆరపేట లో ఇటీవల రోడు ప్రమాదంలో మృతి చెందిన పుడుకారపు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఆరపేటలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి, నాయకులు లోక బాపురెడ్డి లు మంగళవారం పరామర్శించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అని, అలాగే అవయవ దానం చేయడం ఎంతో మంచి నిర్ణయమని, చనిపోయిన అవయదానం వల్ల ఇంక కొందరికి సహాయం చేయడం పట్ల ప్రభుత్వ పరంగా వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పుడుకారపు కిషోర్ రెడ్డి, గడ్డం తిరుపతి, గోపిటడి జలంధర్, గడ్డం లింగారెడ్డి, రాజేందర్, రాజేషు, వినోద్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా..మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎమ్మెల్యే సంజయ్ ఆవిష్కరించారు. అలాగే మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాల్లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్, బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, బంగారుకాళ్ల కిశోర్, పూదరి సుధాకర్ గౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, జిమ్ జావిద్, ఒజ్జెల శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, దానవేణి గంగరాజాం, చిలివేరి హన్మాండ్లు, జరుపుల రాయల్, జక్కం బాబు, అంగడి పురుషోత్తం, తుంగూరి మహేందర్, ఆకుల ప్రవీణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులను ఆదరించాలి

**తెలంగాణ ఉద్యమ కారులు సౌడాలా కామలాకర్, తోగిటి అంజయ్య.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2001 నుండి 2014 వరకు ఎందరో విద్యార్థి నాయకులు ఉద్యోగులు నిరుద్యోగులు సబ్బండ వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమకారులు ఎన్నో నిర్బంధాలకు, పోలీసు కేసులు ఎన్నింటినో భరించి తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పనిచేసినటువంటి ఉద్యమకారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మలిదశ ఉద్యమ కారులు సౌడాలా కమలాకర్, తోగిటి అంజయ్య లు అన్నారు. పట్టణంలో మంగళవారం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత సంవత్సరాల మలిదశ ఉద్యమకారులను హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ కు ఆహ్వానించి వారితో వారి సమస్యలు తెలుసుకుని సానుకూలంగా స్పందించి సమస్యలు తెలుసుకుని, పరిష్కరిస్తారు అని అనుకున్నాం కానీ.. ఇప్పటికీ ఆ సమస్యలు నెరవేర లేవు కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభ్నుత్వ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మె, వంటావార్పు, బందులు, సమ్మెలు, యూనివర్సిటీ విద్యాసంస్థలు ప్రజలు సబ్బండ వర్గాలు వారి వారి పనులకు దూరంగా ఉండి తెలంగాణ రావాలనే ఆకాంక్షతో ప్రజలంతా మమేకమై పార్టీలకతీతంగా తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చుకున్నారు కానీ.. తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటికీ ప్రభుత్వాలు వారికి ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేరు కాబట్టి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకుని అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# సిరిసిల్ల వార్త

## రైతులు పండించిన చివరి గింజ ను కొనుగోలు చేస్తాం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపరెల్ పార్కు, సిరిసిల్ల మార్కెట్ యార్డులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి అపరెల్ పార్కు లో వరి ధాన్యం దిగుమతినీ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు. నిన్నటి వరకు జిల్లాలో సుమారు 2,75,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. గత రబీ సీజన్‌లో 2,69,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగగా, ఈసారి ఇప్పటికే గత ఏడాదికంటే 6,000 మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు జరిగిందన్నారు. ఇంకా జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద మరో 35,000 మెట్రిక్ టన్నుల వరి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఈసారి వరి దిగుబడి గణనీయంగా పెరిగినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి గింజ వరకు



కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద, గోదాముల వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రైస్ మిల్లుల్లో స్థలాభావం లేదా గోదాముల్లో నిల్వ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో కూడా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ నిల్వ సదుపాయాలు కల్పించి ధాన్యాన్ని వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని సివిల్ సప్లై, మార్కెటింగ్, ఐకేపీ, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని చెప్పారు. హమాలీలు, లారీ డ్రైవర్లు ఇతర సిబ్బందికి భోజన వసతులు వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు , పోలీస్ అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఏ.ఓ పద్మ, సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, రవీందర్, మొగిలి, రవి, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాజన్న సిరిసిల్లలో కలకలం

### వాటర్ ట్యాంక్ ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం పురుగుల మందు తాగి దూకేస్తానంటూ బెదిరింపు విడాకుల వ్యవహారమే కారణమంటున్న బాధితుడు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఓ యువకుడు మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల సమయస్ఫూర్తితో పెను ప్రమాదం తప్పింది. వేములవాడ పరిధిలోని శాత్రాజుపల్లెకు చెందిన అశోక్ అనే యువకుడు కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తన భార్యతో విడాకులు వచ్చేలా ఓ వ్యక్తి వ్యవహరించాడని ఆరోపిస్తూ ఆవేదన చెందాడు. ఈ క్రమంలో పురుగుల మందు సేవించిన అశోక్, కొత్త బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఎక్కి కిందకు దూకి ప్రాణాలు తీసుకుంటానంటూ బెదిరింపులకు దిగాడు. ఇది గమనించిన స్థానికులు ఆందోళనతో అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. యువకుడిని కిందకు దిగేలా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.



అయితే, "నేను ఇప్పటికే పురుగుల మందు తాగాను, మరో కాసేపట్లో చనిపోతాను" అంటూ అశోక్ పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉత్కంఠభరితంగా మారింది. ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) కానిస్టేబుల్ శ్రీనివాస్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. క్షణం ఆలస్యం చేయకుండా అత్యంత చాకచక్యంగా వాటర్ ట్యాంక్ ఎక్కి యువకుడిని వెనక నుంచి గట్టిగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇతర పోలీసుల సహాయంతో అశోక్‌ను సురక్షితంగా కిందకు దించారు. వెంటనే అక్కడే ఉన్న ఫైర్ ఇంజిన్ వాహనం ద్వారా యువకుడిని సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, సమయస్ఫూర్తితో వ్యవహరించి యువకుడి ప్రాణాలు నిలబెట్టిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను స్థానికులు, పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా అభినందిస్తున్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




సిరిసిల్ల నియోజకవర్గంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి 30 మంది విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టానికి గుర్తింపుగా అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరమని, ట్యాబ్‌లను విద్యాభివృద్ధికి వినియోగించుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. సిరిసిల్ల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొన్న కేటీఆర్, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా, ఉపాధ్యాయులు, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ జిందం కళ, బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సాయ నిధి నిరుపేదలకు అండ

### 72 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ముఖ్య మంత్రి సాయనిధి నిరుపేదలకు అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 24 విడుతల్లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, తాజాగా 25వ విడుతలో 72 మందికి చెక్కులు అందించడం జరిగిందన్నారు. అంతే కాకుండా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం సర్పంచులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశములో ఆయా గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, తహసీల్దార్ రాచకట్ల సురేష్, ఎంపీడీవో శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్గందుల ప్రసాద్, కోలపురి అంతగిరి, తీగల పుష్పలత, బొల్లవేణి రమేశ్, నవీన్ రెడ్డి, చంద్రారెడ్డి, నేరెళ్ల విజయ్ గౌడ్, సంజీవ్, గొడుగు విఠల్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయాన్ని సందర్శించిన ప్రముఖ దర్శకుడు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన రామాలయాన్ని మంగళవారం ప్రముఖ నటుడు, దర్శకుడు సి.వి. ఎల్.నరసింహారావు సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోని శ్రీ సీతారామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 700 ఏళ్ల నాటి పురాతన ఆలయాన్ని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆలయ గాలి గోపురము నిర్మాణానికి రూ. 10,116 తన వంతు వితరణగా అందజేశారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తల వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఆలయ గోపుర నిర్మాణానికి ప్రతి ఒక్క భక్తుడు తమ వంతు సహాయం అందజేస్తే సకాలంలో గోపుర నిర్మాణం పూర్తవుతుందన్న తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్, కోశాధికారి కిషన్, ఆలయ అర్చకులు వేణుశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

## -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

క్రీడలు స్నేహ భవాని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల వివేకానంద మినీ స్టేడియం లో బాస్కెట్ బాల్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచివిజేతలకు బహుమతులు ప్రదానం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మీ ౣ రాజు,పిట్ట ధర్మరాజు, దయల చంద్రకళ శంకర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డా.వేణుగోపాల్ రెడ్డి కోచ్ శ్రీరామ్ నాయకులు బోయినపల్లి శరత్ రావు జంగిలి శశి, యం ఏ ఆరిఫ్, ప్రవీణ్ రావు , రాజేశ్వర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానంద స్టేడియం లో బాస్కెట్ బాల్ కోర్టు అభివృద్ధి కి కృషి చేస్తా...క్రీడలతో మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు



పెరుగుతాయి.పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలని,క్రీడలు దోహద పడతాయి అన్నారు.జగిత్యాల జిల్లా పరిసరాల్లో తక్కువ దూరంలో కేంద్రీయ విద్యాలయం,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తాం.విద్యాలయాల ఏర్పాటులో విద్య విషయం లో రాజకీయాలు అవసరం లేదు.కొందరు కావాలని రాజకీయం చేస్తున్నారు.విద్యార్థులకు క్రీడలు,నాణ్యమైన విద్య అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.పిల్లలు గొప్ప కలలు కని సాకారం చేసుకోవాలి అని సూచించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాయికల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ బస్ స్టాండ్ వద్ద వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలిగేటి అనిల్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ప్రజా ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ప్రగతికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్యశ్రీధర్, కౌన్సిలర్లు బత్తిని మహేశ్వరీనాగరాజు,తెరాస మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ గారు,కొయ్యడి మహిపాల్, మ్యాకల రమేష్, మహేష్ గౌడ్, హరీష్ రావు, శ్రీరాముల సత్యనారాయణ, కన్నాక మహేందర్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెడ్పిహెచ్ఎస్ కల్లెడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల సందర్భంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.పాఠశాల స్థాయిలో 563/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న పొన్నం దీక్షిత,556/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన నేరెల్ల శ్రీహర్షిణి, 477/600 మార్కులతో తృతీయ స్థానాన్ని పొందిన కుంట వర్షిణిలను పాఠశాల హెచ్.ఎం, స్టాఫ్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మొదటి ర్యాంకు సాధించిన పొన్నం దీక్షితకు ట్రిపుల్ ఐటి బాసరలో సీటు రావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ ఏడాది పాఠశాల నుండి మొత్తం 37 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా,అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలను నమోదు చేయడం విశేషం. వీరిలో 19 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి



పాఠశాల కీర్తిని చాటారు. 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన విద్యార్థినికి కల్లెడ సర్పంచ్, చేతుకూరి గంగోత్రి పరశురాం,ఉపసర్పంచ్ ఎన్.జనార్ధన్ మాజీ ఎంపీటీసీ పరశురామ్ గౌడ్ వార్డు సభ్యులందరూ కలిసి మెమెంటోలతో సత్కరించారు.విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికీ సర్పంచ్ చేతుకూరి గంగోత్రి పరశురాం నగదు బహుమతి అందజేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు.తమ పిలుపును మన్నించి విద్యార్థులను అభినందించడానికి విచ్చేసిన సర్పంచ్,ఎంపీటీసీ సభ్యులందరికీ హెచ్.ఎం,ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాదం జరిగి ఐదు రోజులైనా స్పందించరా?

### ప్రభుత్వ నిరక్ష ్యంపై దావ వసంత సురేష్ ధ్వజం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామంలో గత ఐదు రోజుల క్రితం సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 500 ఈత, తాటి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ విషాద ఘటనతో ఉపాధి కోల్పోయిన గీత కార్మికులను జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు.మంగళవారం ప్రమాద స్థలాన్ని సందర్శించి,కాలిపోయిన వనాలను పరిశీలించి బాధితుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్నాపూర్ గ్రామంలో సుమారు 27 కుటుంబాలు కేవలం ఈ వనాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని,తాజా ప్రమాదంతో వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా,స్థానిక యంత్రాంగం గానీ,సంబంధిత శాఖాధికారులు గానీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. కనీసం క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయకపోవడం ప్రస్తుత ప్రభుత్వానికి గీత కార్మికుల పట్ల ఉన్న నిరక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గీత వృత్తిపై ఆధారపడిన వారికి అండగా నిలిచారని, చెట్టు శిస్తు మాఫీ చేయడంతో పాటు గీత కార్మికుల సంక్షేమం కోసం ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి,క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ రావు,గంగారెడ్డి,గ్రామ సర్పంచ్ సతీష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభు గౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గంగారం గౌడ్, మురళి గౌడ్,మిస వేణుగోపాల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## ఘనంగా రైతు అవగాహన సదస్సు

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామంలో ఘనంగా రైతు అవగాహన సదస్సు నిర్మించారు.నీరంతరం రసాయన ఎరువుల వాడకంతో దెబ్బతింటున్న భూములను కాపాడుకోవడానికి, నేల తల్లిఆరోగ్యాన్ని రక్షించడానికి బీర్ పూర్ వ్యవసాయ శాఖ నడుం బిగించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బీర్పూర్ మండలంలో "ఖేత్ బచావో అభియాన్" పేరిట నెల రోజుల పాటు నిర్వహించే రైతు అవగాహన సదస్సులు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జూన్ 1 నుండి జూన్ 30 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ సదస్సులు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని నరసింహులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సృజన,సుశీన్ అధ్యక్షతన రైతు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రైతులకు ఆధునిక మరియు సేంద్రీయ సాగు పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ తిరుపతి మాట్లాడుతూ.. రైతులు గుడ్డిగా ఎరువులు వేయకుండా, భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యాప్తంగా మంగళవారం రోజున రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్ జెండా ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి, ప్రాథమిక పశువైద్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారి డా. రాకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి జెండా ఆవిష్కరించగా, కొడిమ్యాల ప్రాక్స్ కార్యాలయంలో చైర్మన్ రాజనర్సింగరావు, తిర్మలాపూర్ ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ పోలు రాజేందర్, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు చేయూత

**రాయికల్ ప్రభాతవార్త:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన నిరుపేద ప్రతిభా గల విద్యార్థులైన నేత గిరి సంజన, రాజు దీపక్ ల ట్రిబుల్ ఐటీ చదువు కోసం అబుదాబిలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులంతా కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించగా మంగళవారం పాత్రికేయుడు శ్రీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మాజీ సర్పంచ్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, నాయకులు జక్కుల ప్రసాద్, మహేందర్ గౌడ్, అన్నవేని వేణు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ , ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ప్రజల



రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు , పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఏసీబి న్యాయమూర్తి, ఇన్చార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నామ సంతోష్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయమూర్తి లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర మర్చిపోలేనిదన్నారు. న్యాయమూర్తులు ఉద్యమంలో తమ వంతు పాత్ర పోశించారాని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి నీరజ, మేజిస్ట్రేట్ లు, ఫోరం అధ్యక్షుడు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారమితలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను తెలంగాణ చరిత్ర గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళ వారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కాలంనాటి తీపు గుర్తులను గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ బీర్ఎస్ పార్టీ ని స్థాపించింది ఏకైక లక్ష్యం తెలంగాణ ఏర్పాటెననీ పేర్కొన్నారు ఉద్యమంలో గోసి గొంగడేసి పల్లె పల్లె నేకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సభలు ఏర్పాటు చేసి ప్రజలని నాయకులను ఏకం చేసిన ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, అలుగునూరు కార్పొరేటర్ కాల్వ మల్లేశం, పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఉద్యమకారులు మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవంలో భారతీయ జనతా పార్టీ కృషి ఎంతగానో ఉందన్నారు. 1989 లో అప్పటి జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సమావేశం నిర్వహించి 1999 నుండి 2004 ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశం పొందుపరచడం జరిగిందని, అప్పటి కేంద్ర మంత్రివర్యులు దివంగత సుష్మ స్వరాజ్ అరుణ్ జెట్లీ కృషితో జూన్ 2, 2014 రోజున తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందన్నారు. ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్రం అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శిలు శీలం కుమార్ యాదవ్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగురుమామిడి ఎంపీడీఓగా రామ్మోహన్ చారి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కళికోట రామ్మోహన్ చారి సోమవారం రోజున ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. సాధారణ బదిలీలో భాగంగా వీరు చిగురుమామిడి మండలంనకు రాగా ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ టి విజయ్ కుమార్ తిమ్మాపూర్ మండలం నకు వెళ్లినట్లు తెలిసింది. రామ్మోహన్ చారి కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి బదిలీ పై చిగురుమామిడి కి వచ్చారు. వీరు మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు అందరం కలిసి కట్టుగా పనిచేసుకుందామని మండల ప్రజలను కోరారు. మండల పరిషత్ సిబ్బంది నూతన ఎంపీడీఓ కు స్వాగతం పలికారు.

# కరీంనగర్ వార్త

## విశ్వవిద్యాలయ అభివృద్ధే లక్ష్యం

**-విసి ఆచార్య ఉమేశ్ కుమార్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శాతవాహన విశ్వ విద్యాలయ పరిపాలన భవనంలో వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేశ్ కుమార్ జాతీయ పతాకం ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అన్ని రకాల మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆధునిక పద్ధతులలో డిజిటల్, ఈ క్లాస్ రూములతో విద్యాబోధన జరుగుతోందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఆర్ట్స్, సైన్స్, కామర్స్ కళాశాలలో రెండేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు కి దరఖాస్తు చేసామని తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలంటే అధ్యాపక, అధ్యాపకేతర బృందం కలిసి సమిష్టిగా పనిచేస్తూ, రాష్ట్రంలో మెరుగైన విశ్వవిద్యాలయంగా నిలపడానికి ప్రయత్నం చేయాలన్నారు. వేడుకలలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓఎస్డి టు విసి డా. హరికాంత్, డీన్ సీడీసీ డా. జాఫర్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. రమాకాంత్, డా. పద్మావతి, డా. మనోహర్, డా. శ్రీశైలం, పరిపాల నాధికారులు డా. నజిముద్దీన్ మునవర్, డా. హుమెరా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల ఆకాంక్ష నెరవేర్చినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, కాలేజెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమేని, పలువురి పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2014లో సాధ్యమైనదని అన్నారు. దేశంలోని 29 రాష్ట్రంగా పరిగణించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రం వనరులతో ప్రభుత్వం అభివృద్ధిని సాధ్యం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ వివక్షకు గురైనప్పటికీ పలు ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించిందని చెప్పారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిని శరవేగంగా సాధిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట సిగలో.. జాతీయ అవార్డులు..

### వైభవ్ కాటన్ కార్పోరేషన్‌కు
### దక్కిన అఖండ ఘనత..





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రతి యేట భారతదేశంలోని 29రాష్ట్రాలలో అనేక పబ్లిక్ రంగ సంస్థలలో వివిధ రంగాల ద్వారా చిరకాలంగా విశేష సేవలు అందిస్తున్న సంస్థలకు అమెరికా దేశానికి చెందిన గ్లోబల్ రిసెర్చ్ ఆండ్ ఫౌండేషన్ సంస్థ 220 రంగాలలో విశిష్ట సేవలందించిన సంస్థల మేనేజ్‌మెంట్‌లకు ప్రతియేటు ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ ప్రెస్టేజ్ అవార్డులను సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని ఉబ్లి నగరంలో నిర్వహించిన ఒక పెద్ద సెమినార్‌లో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన వైభవ్ కాటన్ కార్పోరేషన్, వజ్రకల్ప కాటన్ సంస్థలకు గ్లోబల్ రిసర్చ్ సంస్థ ఫౌండర్ ఆండ్ చైర్మన్ శ్రీధర్ దావస్కర్ కర్ణాటక చిత్రపరిశ్రమ ఆగ్రహీరో కరణ్‌మోహార్ చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్ ముక్క నారయణ అవార్డు అందుకున్నారు. జమ్మికుంట పట్టణంలో ఎన్నో కాటన్ పరిశ్రమలు ఉన్నప్పటికి గత 30సంవత్సరాలుగా వైభవ్ కాటన్ కార్పోరేషన్, వజ్రకల్ప కాటన్‌లు నిర్విరామంగా ప్రతియేటు ఈ ప్రాంత రైతుల నుండి నాణ్యత కల్గిన పత్తిని కొనుగోళ్లు చేసి జిన్నింగ్ చేసిన అనంతరం పత్తి బేళ్లను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు పంపి వైభవ్ కాటన్ కార్పోరేషన్, వజ్రకల్ప కాటన్‌లు ఇప్పటికి పలుమార్లు ఎన్నో సంస్థల నుండి ప్రశంసలు అందుకుంది. నిర్విరామంగా సంస్థను కొనసాగిస్తూ వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ వైభవ్, వజ్రకల్ప కాటన్ పరిశ్రమలు చేసిన కృషికి సంస్థ డైరెక్టర్ ముక్క నారాయణకు ప్రశంస పత్రం, షీల్డ్ అందజేసి ఘనంగా ఉబ్లిలో సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నారయణ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి జమ్మికుంట పట్టణంలోని రెండు కాటన్ పరిశ్రమలకు ఈ అత్యున్నత పురస్కారం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ ఘనత ఈ ప్రాంతానికి చెందిన రైతులకు వ్యవసాయ కార్మికులకు దక్కుతుందని వారి కృషి, వారి శ్రమ వల్లనే కాటన్ పరిశ్రమ జమ్మికుంటలో గత 30సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కొనసాగుతుందని నారయణ సంతోషం వ్యక్తం చేసారు. కాటన్ పరిశ్రమ అభివృద్ధికి రైతాంగానికి శ్రమ తగ్గ ఫలితం దక్కాలంటే కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) సకాలంలో ఎంఎస్‌పి ధరలకు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని అప్పుడే రైతులు పండించిన పత్తి పంటను తమ మిల్లుల్లో జిన్నింగ్ చేసి ఇక్కడి నుండి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు పంపించడం జరుగుతుందన్నారు. వజ్రకల్ప కాటన్ యాజమాన్యం కుటుంబ కారణాల వల్ల కర్ణాటకకు వెళ్లలేక అవార్డు అందుకోలేకపోయింది. జమ్మికుంటకు రెండు జాతీయ అవార్డులు రావడం పట్ల ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**ఈ ప్రెస్టేజ్ అవార్డు ఈ ప్రాంత రైతులకే అంకితం..**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖ కాటన్ వ్యాపారి వైభవ్.. ఆదిత్య కాటన్ సంస్థల చైర్మన్ ముక్క శివకుమార్ మాట్లాడుతూ అమెరికా దేశానికి చెందిన గ్లోబల్ రిసెర్చ్ ఆండ్ ఫౌండేషన్ గత 30-40 సంవత్సరాలుగా జమ్మికుంట ప్రాంతంలో కాటన్ పరిశ్రమలు నిర్విఘ్నంగా కొనసాగిస్తూ ఈ ప్రాంత రైతాంగం ఎక్కువగా జాతీయ పంట అయిన పత్తికి ప్రాధాన్యత ఇస్తూ నాణ్యత కల్గిన పత్తిని పండించడం రైతుల నుండి అటు సిసిఐ, ఇటు ప్రైవేట్ కాటన్ సంస్థలు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి జిన్నింగ్ చేసిన అనంతరం జాతీయ మార్కెట్‌లో ఈ ప్రాంత రైతులు పండించిన పత్తి (పొడవాటి పింజం) బయట ప్రాంతాలలో లభించకపోవడం రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ఈ పత్తి పంట వల్ల తమ కాటన్ పరిశ్రమలు నడవడాన్ని జాతీయ సంస్థలు గుర్తించడం గర్వంగా ఉందన్నారు. ఈ ప్రెస్టేజ్ అవార్డు జమ్మికుంట ప్రాంత రైతాంగానికే అంకితమని ఆయన అన్నారు. ప్రకృతి కనికరించి సకాలంలో మంచి వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండితే వారు సంతోషంగా ఉంటారని వారు సంతోషంగా ఉంటేనే కాటన్ పరిశ్రమ మరింత ముందుకు సాగుతుందని ముక్క శివకుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# హుజురాబాద్‌లో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

**-- మువ్వెన్నెల రెపరెపలు...**
**ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ**





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హుజురాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్తలు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**-- ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు...**

పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల అధిపతులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రమేష్ బాబు, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నరేందర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) కంచి వేణు జెండాను ఎగురవేశారు. ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సుగుణ, ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్, పోలీస్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందుండే పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసిపి కార్యాలయంలో ఏసిపి మాధవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ శ్రీనివాస్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ జరిగింది.

**రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మువ్వెన్నెల సంబరం...**

వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు తమ కార్యాలయాల్లో జెండాలను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ దినాలను గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**-- విద్యాసంస్థల్లో ఉత్సాహంగా...**

పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఆయా సంస్థల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత విశేషాలను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# హుజూరాబాద్ వార్త

## ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న జరిగే ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని డిటిఎఫ్ నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఎంఆర్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ విడపు శ్రీనివాస్, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. ఈశ్వర్ రెడ్డి, విద్యా పరిరక్షణ జిల్లా ఉపాధ్యక్షులు వి. రత్నం లు ఛలో హైదరాబాద్ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో 10 శాతం, రాష్ట్రప్రభుత్వం 20శాతం నిధులు కేటాయించాలని, జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని కోరారు. ఈ ధర్నా కు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. చక్రాదర్, మండల అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. వెంకట స్వామి, కమిటీ సభ్యులు సిహెచ్ మహేందర్, అల్లి శ్రీనివాస్, చిరంజీవి, బండ శ్రీనివాస్, సత్యారాజాం, ఎం. వేణుగోపాల్, ఆదాలు పాల్గొన్నారు.

## నేరెళ్ల గ్రామపంచాయతీలో మద్య నిషేధ తీర్మానం

**- గ్రామస్థులకు పిలుపు**



**కమలాపూర్: ప్రభాతవార్త.** నేరెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో, మంగళవారం సర్పంచ్ జెట్టి నాగలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. గ్రామంలో శాంతి భద్రతలు, మహిళలు, యువత సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశంలో గ్రామ పరిధిలో పూర్తిగా మద్య నిషేధం అమలు చేయాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇకపై గ్రామంలో ఎవరూ బెల్ట్ షాపులు నిర్వహించడానికి వీల్లేదని, అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ.10,000 జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, బెల్ట్ షాపుల సమాచారం అందించిన వారికి ప్రోత్సాహకంగా రూ.2,000 నగదు బహుమతి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామంలో అనధికార మద్యం అమ్మకాలను పూర్తిగా అరికట్టి, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా కాపాడాలన్నదే తమ లక్ష్యమని సర్పంచ్ నాగలక్ష్మి తెలిపారు.ఈ తీర్మానానికి గ్రామ ఉపసర్పంచ్ బండి తిరుపతితో పాటు వార్డు సభ్యులు యాంసాని రాజు, బాసిరి కృష్ణ, బాసిరి కిరణ్, శివరాత్రి తిరుపతి, వేల్పుల సరోజన, తోట ముప్పు వసంత తదితరులు మద్దతు తెలిపి ఆమోదించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి**

**బిజెపిలో చేరిన పలువురు మహిళలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. మంగళవారం రామగుండం నియోజకవర్గ కార్పొరేషన్‌లోని 48వ డివిజన్ లక్ష్మీ నగర్‌లో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ అధ్యక్షతన ఎల్తూరి సరిత రాజయ్య ఆధ్వర్యంలో పలువురు మహిళలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల అభ్యున్నతి, సామాజిక న్యాయం, అన్ని వర్గాల అభివృద్ధి కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 48వ డివిజన్‌లో మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో



పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎల్తూరి సరిత రాజయ్య మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మహిళలు ఈదునూరి సంధ్య, అనసూర్య, స్వప్న, సుమలత, సహన, స్రవంతి, రాధిక, రాజమోళి, అను, లావణ్య, భాగ్య, తార, మహేశ్వరి, రాధ, రాజేశ్వరి, చంద్రకళ పార్టీలో చేరారని, భవిష్యత్తులో మరింత మంది మహిళలు బిజెపిలో చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తడగొండ నరసన్న, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, లక్ష్మీ నగర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బియ్యాల మహేందర్, ఇదినూరి విక్రమ్, చెర్రీ, వేణు, రాజమోళి, లక్ష్మణ్ తదితరులున్నారు.

# ఇష్టానుసారంగా చెరువు మట్టి తవ్వకాలు... పట్టించుకోని అధికారులు

**దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్నామంటూ**

**నిమ్మనపల్లి ప్రజల ఆగ్రహం**

**రహదారిపై బైఠాయించి మట్టి లారీలు నిలిపివేత**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో మట్టి లారీలను సర్పంచ్ వేల్పుల రమేష్, గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా మట్టి తరలిస్తున్నారని ఆరోపిస్తూ లారీలను నిలిపివేసి, రోడ్డుపైనే కూర్చొని నిరసన తెలిపారు. రోజుకు వందలాది టిప్పర్లు ఓవర్ లోడ్‌తో తిరగడం వల్ల గ్రామంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారుతున్నాయని, వాహనాల వల్ల వచ్చే దుమ్ముతో స్థానిక ప్రజలు శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. వ్యాపార స్వార్థం కోసం చెరువుల్లో మట్టిని యథేచ్ఛగా తవ్వేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ తవ్వకాల వల్ల చెరువుల్లో నీరు నిలిచే సామర్థం తగ్గిపోతుందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతిని భవిష్యత్తులో భూగర్భ జలాలు దారుణంగా పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అక్రమ మట్టి రవాణాపై అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరిని నిలదీశారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ అధికారులు స్పందించి నిమ్మనపల్లి చెరువు మట్టి తవ్వకాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ ప్రాధాన్యతను స్మరించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బషీరుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ రమేష్ జెండా ఎగురవేశారు. కోర్టు ప్రాంగణంలో సివిల్ సబ్ జడ్జ్ భవాని, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను గుర్తుచేశారు. సింగిల్ విండో సహకార సంఘంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు



జెండా ఆవిష్కరించి తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు

**కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొంది, భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణిలను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్షణ రంగంలో మన జిల్లాకు చెందిన ఇద్దరు యువతులు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. దేశ సేవ కోసం భారత సైన్యం, వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని, ఇది జిల్లాలోని మిగతా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లా నుండి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో వచ్చే ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు యువశక్తి ప్రోగ్రామ్ ఒక సమర్థవంతమైన వేదికగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## ఎరువులు విత్తనాల దుకాణాల్లో తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారిణి

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎరువుల విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల, విత్తనాల యొక్క రిజిస్టర్లు ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ రైతులకు వానాకాలం సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నాణ్యతలేని విత్తనాలు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని దుకాణాలు ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వహణకు సూచించారు. ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. పాత స్టాక్ ను పెరిగిన ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని నకిలీ విత్తనాలు అమ్మరాదని అన్నారు.

## కాంట్రాక్టు కార్మికులపై వేధింపులు ఆపాలి

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**



ఎన్‌టీపీసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను మెడికల్ చెక్‌అప్‌ల పేరుతో అనేక ఇబ్బందులకు, వేధింపులకు గురిచేస్తున్న యాజమాన్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం సీఎంవో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌టీపీసీ ధన్వంతరి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల మెడికల్ చెక్‌అప్‌లను నిలిపివేయాలని కోరుతూ సీఎంవోకు మెమోరాండం సమర్పించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం పేరుతో నిర్వహిస్తున్న మెడికల్ పరీక్షలను యాజమాన్యం వేధింపుల సాధనంగా మార్చిందని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ అనవసర ఒత్తిళ్లు తెస్తున్న చర్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, బూమల్ల చందర్, దగ్గుల సత్యం, చింతల సత్యం, ఇజ్జగిరి భూమయ్య, దండపాణి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాసు, జమీల్ భాయ్, శంకర్, పురుషోత్తం, డి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సరోజనకు ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాతృమూర్తి అయిన మూల సరోజన పెద్దకర్మ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని మారుతీ ఫంక్షన్ హాల్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నేత్ర దానం చేసి ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత మూల సరోజన సంస్మరణ సభను ఘనంగా నిర్వహించి వారి కుటుంబ సభ్యులు మూల ప్రేమ సాగర్ రెడ్డి ఇతర సభ్యులకు జ్ఞాపికను అందజేసినారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్లు మున్సిపల్ చైర్మన్ లు సింగిల్ విండో చైర్మన్లు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో అద్భుత ఫలితాలు

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారు జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, కోట్లాది మంది ప్రజల దశాబ్దాల పోరాటాల ఫలితంగా మన కలల సాకారమైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ, నేడు ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతోంది. మన చరిత్ర చాలా గొప్పది నిజాం పాలన నుండి మొదలుకొని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు మన పూర్వీకులు చూపిన తెగువ,ఆత్మాభిమానం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం జూన్ 2, 2014న భారతదేశంలో 29వ రాష్ట్రంగా మన తెలంగాణ అవతరించింది మన ప్రజా ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో విద్య, వ్యవసాయం, సంక్షేమం,ఐటీ మరియు పారిశ్రామిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కౌన్సిలర్స్ కొట్టె సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగోతుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, వివిధ గ్రామల సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## బి ఆర్ ఎస్ అధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం చొప్పదండి నియోజకవర్గ కేంద్రం లో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ల నేతృత్వం లో ఎన్ టి ఆర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగుర వేసి స్వీట్ లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం చావు దాకా పోయి తెలంగాణను తెచ్చిన మహానుభావులు కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో సంస్కరణలను తీసుకురావడమే కాకుండా, తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, నాయకులు మాచర్ల వినయ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, మాదారి శ్రీనివాస్, ఎం డి అజ్జు, ఎం డి జహీర్, గాండ్ల లక్ష్మణ్, సిపెల్లి గంగయ్య, వెల్మ స్వామి రెడ్డి, పెద్దెల్లి అనిల్, వడ్లకొండ శ్రీనివాస్, కొక్కుల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్ ను స్మరించుకున్న బీజేపీ నేతలు

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాకినాడ తీర్మానం నుంచి పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదించే వరకు భారతీయ జనతా పార్టీ నేత సుష్మా స్వరాజ్ అద్వితీయ కృషి చేశారు తెలంగాణ ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, ఉపసర్పంచ్ నాగసముద్రాల సాయికిరణ్, కార్యదర్శులు కాగిత సాయి ఐద మారుతి, సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేష్, బూత్ అధ్యక్షులు చీకట్ల శ్రీకాంత్, తాళ్లపల్లి రవి, నాయకులు రాపల్లి శ్రీనివాస్ ,పాలోజి వెంకటరమణ, రాములు ,గుంట ఐలయ్య, ఇరుకుల్ల రాజు, లచ్చయ్య మల్లయ్య, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

## యువత చైతన్యంతోనే సామాజిక ప్రగతి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:



గ్రామాల్లో, పట్టణాల్లో యువత ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, అప్పుడే సామాజిక సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆ దిశగా యువత ముందుకు సాగాలని, యువత సామాజిక చైతన్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి మండల పరిషత్ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు జన్మదిన వేడుకలు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చందు ను ఘనంగా సన్మానించి సత్కరించారు. కొండగట్టు ఆలయం ఉత్సవ కమిటీ చైర్మన, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి, లింగాల ఆనంద్, నాయకులు ఒల్లాల కృష్ణహరి, మచ్చ రమేష్, మహేషుని మల్లేశం, కళ్యాణపు శ్రీనివాస్, గుర్రం రాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయంలో అవినీతిని నిర్మూలించాలి

మల్యాల/ ప్రభాతవార్త

కొండగట్టు అంజన్న ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిర్మూలించి భక్తులకు సౌకర్యాలను మెరుగుపరచాలని మంగళవారం మల్యాల మండలం బిజెపి శ్రేణులు ఆలయ ఈవో అంజనా రెడ్డికి వినతిపత్రం అందజేశారు, స్వామివారి ఆలయంలో కొబ్బరికాయ కొట్టేచోట అక్రమ వసూలు నిలిపివేయాలని, వాహనాలను, ఆలయంలో దర్శనాలకు అనుమతించేందుకు వసూలు కు పాల్పడుతున్న సెక్యూరిటీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని, ఆలయంలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాలపై పర్యవేక్షణ లోపం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,

## ఖరీఫ్ లో రైతులు ఇంటి వద్దనే యూరియా బుకింగ్

మల్యాల/ ప్రభాత వార్త



వానకాలం పంటలకు రైతులు నేరుగా తమ ఇంటి వద్ద నుండి యూరియా బుక్ చేసుకుని కొనుగోలు జరప వచ్చునని మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, మంగళవారం మండలంలోని మానాలలో రైతు నేల రక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ వానకాలం సీజన్ లో ప్రభుత్వం సూచించిన సన్న రకాల వరి సాగు చేయాలన్నారు, రైతులు యూరియా వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని అన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాపారావు, ఉప సర్పంచ్ జమున, పంచాయతి కార్యదర్శి మధు తోపాటు రైతులు పాల్గొన్నారు,

## మల్యాలలోఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

మల్యాల /ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మల్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కేంద్రం లో గల ప్రభుత్వ కార్యాలయాలు, కొండగట్టు ఆంజనేయస్వామి ఈవో కార్యాలయం,గ్రామ పంచాయతీలు, బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు, కార్యక్రమంలో అధికారులు, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## చొప్పదండి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చొప్పదండి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటు నిర్వహించారు.జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్ల అనూష్ లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకుని, అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్,జిల్లా బీజేఎం ప్రధాన కార్యదర్శి సంగ నరేష్ ,జిల్లా బీజేఎం కార్యదర్శి గుర్రం సమర్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్,పట్టణ ఉపదెక్షులు తడూరి రామకృష్ణ,సిరిపురం గంగారం,అర్ధవెల్లి శ్రీనివాస్,అనుకారి సాయికృష్ణ,ఓబీసీ మోర్చా అదెక్షులు అమరగొండ తిరుపతి,ఎస్సీ మోర్చ అదేకుశులు కొత్తూరి అశోక్,కిసాన్ మోర్చా అదెక్షులు కల్లెం మనీష్ రెడ్డి ,కోటగిరి ప్రశాంత్,ఎగురుల అంజయ్య,పెంచికల అజయ్,కళ్యాణ్,రాజేందర్,ఆదిత్య ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త: బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు భీమేశ్వర రిసార్ట్స్ వద్ద బిజెపి కౌన్సిలర్స్, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో 12 జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటి వరకు స్వార్థపరుల చేతికి పగ్గాలు ఇచ్చారని, రానున్న ఎన్నికల్లో దేశం కోసం, ధర్మం కోసం పాటు పడే బిజెపిని ఆదరించి, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం, కుమ్మరి శంకర్, సంటి మహేష్, మల్లేశం, కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, వైభవ్ బాలరాజ్, బండ మల్లేశం, మైలారం శ్రీనివాస్, పిన్నింటి హనుమాన్లు, వివేక్ రెడ్డి, బిల్లా కృష్ణ, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం, మల్లేశం యాదవ్, దులేబాషా, కట్కం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, పోతారం సాయి, లాలా శేకర్, నేరేళ్ల సాయి, కిరణ్, యశ్వంత్ తదితరులున్నారు.



# జెండా ఆవిష్కరణలో జగడం..!

## బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం
## చందుర్తి పార్టీ లో బహిర్గతమైన విబేధాలు

చందుర్తి - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు దూషణ పర్వానికి దిగారు, చందుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ బాధ్యులు చల్మెడ లక్ష్మీనరసింహారావు దృష్టికి నాయకులు తీసుకువెళ్లారు, దీంతో మండల నాయకులు సమావేశమై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ నిర్వహించాలని చల్మెడ ఆదేశించినట్లు కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు తెలపడంతో వివాదం ముదిరింది, దీంతో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య జోక్యం చేసుకొని ఇదే విషయాన్ని ముందస్తుగా పార్టీ కార్యకర్తలకు చెప్పాలని కోరడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది, తెలంగాణ ఉద్యమకారుడైన ఈర్లపల్లి రాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, దీంతో ఐదు నిమిషాల పాటు జెండా ఆవిష్కరణ కార్యక్రమం వద్ద వాగ్వాదం జరగడంతో చివరికి మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. మండల నాయకుల్లో సమన్వయం లోపించడంతో ఈ సంఘటన జరిగినట్లు పలువురు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెల్మె డ లక్ష్మీనరసింహారావు జోక్యం చేసుకొని పార్టీలో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు కోరారు.

# వేములవాడ వార్త

# మున్సిపల్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. సకల జనుల ఆకాంక్షలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీదేనని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యమకారులకు నిజమైన గుర్తింపు, గౌరవం దక్కాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు,నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,గ్రామపంచాయతీలు మరియు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకంతో పాటు తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు ఘనంగా , ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర సాధనలో వారి పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో స్మిగ్ధ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానక సత్యం బిజెపి మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు సెస్ కార్యాలయంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన లోకుర్తి నిశాంత్ ,కమల ,వడ దెబ్బతో మృతి చెందిన షేక్ హైదర్ కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని,అధైర్య పడవద్దు అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చింది కాంగ్రెస్

## -సోయినేని కరుణాకర్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోయినేని కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాలుగా సాగిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యదర్శి వకులాభరణం శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, బండ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, వంగపల్లి మల్లేశం, ఎడపల్లి అనిల్, జగదీష్, హరీనందన్ రెడ్డి, ఎల్లా గౌడ్, రాజు, కైలాసం, భూమిరెడ్డి మల్లేశం తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమరవీరులకు నివాళులర్పించారు.

# రాజన్న దేవస్థానంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం భీమేశ్వర సదన్‌లో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం ఆలయ ఎస్పిఎఫ్ సిబ్బంది ఈవోకు గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు నివాళి అర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, పూలమాల సమర్పణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేసి, తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ఎస్పిఎఫ్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా..బియ్యం, నగదు అందజేత

## సర్పంచ్ జిన్నా అనూష

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు శనిగరం వర్షరాములు కుటుంబానికి అండగా నిలుస్తామని సర్పంచ్ జిన్నా అనుష భరోసా ఇచ్చారు. ఇటీవల అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబానికి రూ. వెయ్యి నగదుతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో కార్మికుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు రగడ సానుభూతి తెలిపారు.ఆమె వెంట,ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకుడు జిన్న అనిల్ కుమార్, వార్డు సభ్యులు జాగిరి ఆనందం, జాగిరి కిరణ్, మొకెనపెల్లి బాలరాజు, రేగుల పద్మ ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని మరింత అభివృద్ధి

**మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్**

**మంథని ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకెళ్తామని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. అవతరణ దినోత్సవాన్ని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి మంథని పట్టణ రూపురేఖలను మరింతగా మార్చి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి రమేష్, జంభోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, ఎల్లేంకి వంశీధర్ , ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం

**సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**
బిట్టుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు తెలంగాణ తల్లి విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ



అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువరాదని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, దేవా సమ్మయ్య, తెలుసురి కుమార్, కాసు రాజేందర్, తోట్ల రవీందర్, వేముల సతీష్, తెలుసురి రమేష్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, సెక్రెటరీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్**

**పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం**

**ముత్తారం, ప్రభాతవార్త:**



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎనలేనివని మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ శాలువాలు కప్పి సన్మానించి, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజల ఆరోగ్య రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేయడం ద్వారా వారి కుటుంబాలకు కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కలిగిన దేవరాజు, మాదాసి వనజ నరేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ బాబు, అంగన్వాడి టీచర్ కళావతి, చిలువేరు భూమయ్య, గాదస్వామి, రేపాల అశోక్, బొడ్డుగట్టు రాజు, గుర్రాల రాయమల్లు, సిరారపు రాజయ్య, పర్లపెల్లి భూమయ్య, తోడేటి వినోద్, వడ్ల రాజేశం తదితరులున్నారు.

# మంథని వార్త



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో బిఆరఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా వెంకట రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, కె సి ఆర్ అమరణ నిరాహార దీక్షతో తెలంగాణ సిద్ధించిందన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అప్పటి సిఎం కె సి ఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ రానున్నది బి ఆర్ ఎస్ పాలనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి , బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బియ్యాని రాజు, మాజీ ఉప సర్పంచ్ శంకర్, నాయకులు బియ్యాని రమేష్, బియ్యాని శ్రీనివాస్, కండె రమేష్, అటాల శ్రీకాంత్, ఎర్రం రాజు, ధర భూమయ్య, ఎర్రం దేవేందర్, ఎర్రం కిట్టు, రమాకాంత్, బియ్యాని మొగిలి, ఎర్రం మహేందర్ తదితరులున్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**– సేవా కార్యక్రమాలతో సమాజాభివృద్ధికి లయన్స్ క్లబ్ కృషి**

**–క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**

**రామగిరి ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆకలి నివారణ, పర్యావరణ పరిరక్షణ, నేత్రదాన అవగాహన వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజంలోని అవసరమైన వర్గాలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను క్లబ్ సభ్యుల సహకారంతో విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య, బుద్ధార్తి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట చంద్రయ్య, కుమారస్వామి, శ్రీనివాసచారి, బోనాల సతీష్, బాలసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు కోండు లక్ష్మణ్**

**రామగిరి ప్రభాతవార్త:**
రామగిరి మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించాగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో అప్పుల కుంపటిగా మార్చిన ఘనత బిఆర్ఏస్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలకి దక్కిందన్నారు. తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు దొరల గడీల పాలన చూసారని గత మూడేళ్ల నుండి నిజాం రాజుల పాలన తలపించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం మరియు మక్కలు కొనుగోలు చేయక రైతులను నానా ఇబ్బందులు పెడుతుందని కట్టింగుల రూపంలో దాదాపు ఒక ఎకరాకు రెండు నుండి మూడు క్వింటాళ్ల ధాన్యం కట్టింగ్ చేయడం ద్వారా రైతు ఒక ఎకరాకు 5000 నుండి 6000



రూపాయలు నష్ట అవుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను తుంగలో తొక్కి కేవలం కాలయాపన చేస్తుందని హైడ్రా పేరుతో పేద ఇండ్లుకూల్చడం మరియు తమ స్వలాభం కోసం ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో రైతుల నుండి భూములను లాక్కోవడంలో ఉన్న శ్రద్ధ నియోజకవర్గాల మరియు రాష్ట్ర అభివృద్ధి మీద ఈ నాయకులకు ద్రుష్టి లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, ఓబీసీ అధ్యక్షుడు సందీప్, సాయిరాం, ఆదిత్య, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**
మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలు, అణచివేతలు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణ యువతకు అవకాశాలు పెరిగాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణలోని వనరులను సద్వినియోగం చేసుకొని సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శివ, బోధనేతర సిబ్బంది రాజు, దుర్గరాజు, తారమ్మతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ స్ఫూర్తితో ఉత్సాహభరితంగా సాగింది.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామపంచాయతీలలో మంగళవారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి మజీద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రావు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో చెరుకు రాజన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వెటర్నరీ దవాఖానలో డాక్టర్ రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ భీమ సంతోష్ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్ల నీరజ-సతీష్ రెడ్డి, గ్రంథాలయంలో నేరెళ్ల లచ్చయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



మహిళా సమాఖ్య భవనం, అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్లు హరిప్రియ, అనంతలక్ష్మి, జలజ, విజయ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ విరాళం

గొల్లపల్లి, ప్రభాతవార్త :




గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ సింగరాజు కోదండరాం చేతుల మీదుగా బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ప్రారంభించి గొల్లపల్లి గ్రామపంచాయతీకి అందజేశారు. రూ.70 వేల విలువ గల ఫ్రీజర్ బాక్స్‌ను గడ్డం సుశీల, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి దాతృత్వంగా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ కోదండరాం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు లయన్స్ క్లబ్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో రెండేళ్ల క్రితం గొల్లపల్లిలో క్లబ్‌ను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గొల్లపల్లి లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటివరకు 150 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిందన్నారు. భవిష్యత్తులో క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో క్లబ్‌లో చేరి సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ నల్ల నీరజ-సతీష్ రెడ్డి, సభ్యులు సురేష్, సత్యనారాయణ, మారం రాజశేఖర్, చాడ వెంకటరమణ, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉప అధ్యక్షుడు కనుకుట్ల లింగారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని డీసీఎంఎస్ ఆగ్రోస్ కేంద్రంలో సబ్సిడీపై జీలుగ, జనుము పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం పంటల సాగుకు ముందుగా భూసారాన్ని పెంపొందించుకోవడానికి ఈ పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు రైతు వేదికను సంప్రదించి అనుమతి పత్రం (పర్మిట్) పొందాలని అధికారులు సూచించారు. జీలుగ విత్తనాలు 30 కిలోల సంచీ రూ.2,452కు, జనుము విత్తనాలు 40 కిలోల సంచీ రూ.3,110కు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు వేదికలో అనుమతి పత్రం పొందిన అనంతరం మాత్రమే డీసీఎంఎస్ ఆగ్రోస్ కేంద్రానికి వెళ్లి ఈ సబ్సిడీ విత్తనాలను పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీసు సిబ్బంది గౌరవ వందనం మధ్య మువ్వన్నెల జెండాను తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్, ఎంపీడీవో పద్మజ, తాసిల్దార్ దత్తు ప్రసాద్, ఎంపీ ఓ శేషయ్య సూరి, సర్పంచులు తొగరు శ్రీనివాస్, నాంపల్లి సంపత్ కుమార్, పోలీసు సిబ్బంది, పలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన ఉద్యోగ, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ నాయకులను ఆర్డీఓ పి. మధు సూదన్ సన్మానించారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో టీ ఉద్యోగుల జేఏ సీ చైర్మన్ ఎం. నాగేందర్ రెడ్డి, ట్రెసా అధ్యక్షులు ఎం. డి. వకీల్, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, నాయకులు ఎం. డి. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, బాలయ్య, రాజ్ గోపాల్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల సంరక్షణకు రైతులకు అవగాహన

### వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టవద్దు: ఏఓ జ్యోతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొడిమ్యాల, అప్పారావుపేట గ్రామాలలో కేత్ బచావో కార్యక్రమం, పంట పొలాల సంరక్షణ కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టకూడదని, అలాంటి చర్యల వల్ల నేల సారవంతత దెబ్బతినడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.27 ప్రకారం ఈ సూచనలను అతిక్రమించే రైతులపై గ్రామ పంచాయతీలు జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అలాగే ఈ అంశంపై గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు కూడా చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, అప్పారావుపేట సర్పంచ్ వినీల, ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి, ఏఈఓలు తేజస్విని, శ్రీలత, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం

బుగ్గారం ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన గ్రామం సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దీక్షిత, అభినయ లకు అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రత్నాకర్ మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. వీరు పది పబ్లిక్ పరీక్షలో బుగ్గారం మండలం టాపర్లుగా నిలిచారు. ఈ విద్యార్థుల ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ఉపాధ్యాయుడు రత్నాకర్ ఇద్దరికీ రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ ధర్మరాజు, ఉప ఉప సర్పంచ్ విజయ్, గ్రామ పాలక వర్గ సభ్యులు కలిసి విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున అందజేసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి బడిని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ, గ్రామ పాలక వర్గం సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు

బుగ్గారం ప్రభాతవార్త
బుగ్గారం మండలం లోని నాలుగు గ్రామాలకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీపీఎస్ శకల్ల, ఎంపీపీఎస్ వెలుగొండ, ఎంపీ యుపీఎస్ చిన్నాపూర్, ఎంపీ యూపీఎస్ గంగాపూర్ పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి ప్రీప్రైమరీ మంజూరు అయినట్లు ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వం ప్రీప్రైమరీ విద్యకు ప్రాధాన్యతనిస్తూ మంజూరు చేసినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్లే మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, వివిధ రకాల టిఎల్ఎం తో చిన్నారులకు బోధన అందించ బడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీప ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త :
మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిజాముద్దీన్,, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాములు గౌడ్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో సులోచన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు లోక మల్లారెడ్డి జాతీయ, ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశి కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ శిరీష, ఆర్ ఐ లు శ్రీనివాస్ ,జమున , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



## రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మంత్రి అజారుద్దీన్‌తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ 1969 నుండి మొదలుకొని అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వరాష్ట్రాన్ని 2014లో సాధించుకున్నారని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రికెటర్ గా తన కెరియర్ ప్రారంభించి ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్నానని మంత్రి తెలిపారు. మతాల పేరుతో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ అన్నారు. గత రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని టీం వర్క్ చేస్తేనే ఫలితాలు వస్తాయని అజారుద్దీన్ తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైసింగ్ తెలంగాణ పేరుతో ముందుకు సాగుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు తీసుకు వస్తున్నారని మంత్రి అన్నారు. విద్యా ద్వారానే సమాజంలో మార్పులు వస్తాయని ఎందుకు అనుగుణంగా విద్య వ్యవస్థలో ముఖ్యమంత్రి సమూల మార్పులు తీసుకువచ్చారని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ సమస్యలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మైనార్టీల సమస్యల పై ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అజారుద్దీన్ స్థానిక నాయకులను కోరారు. జిల్లా కేంద్రంలో ఈద్గా, కాబరస్థాన్ ఏర్పాటు పై కలెక్టర్ తో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.. విద్యార్థుల స్కాలర్ షిప్ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. జగిత్యాల లో మెడికల్ కాలేజ్ ను చూస్తే సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ పాఠశాల సమస్యని పరిష్కరిస్తాని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు. నేను బ్యాటింగ్ ఎంత స్పీడ్ గా చేస్తానో నేను మంత్రిగా అలానే పని చేస్తానని అన్నారు. జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులకు సైతం జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మైనార్టీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. క్రీడకారునిగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం చాలా సంతోషమని మంత్రి అడ్లూరి అన్నారు. క్రీడాకారులకు కులం, మతం ఉండదని మంత్రి తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా రాణించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రాజెక్ట్ ల నిర్మాణం జరిగిందని జగిత్యాల జిల్లా వ్యవసాయానికి మారుపేరుగా మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీన్ల వాణి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ మన్సూర్, ముఖేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు

# సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**

**-ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:





డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరు డికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లాలోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, రూ.66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో మహిళలు రూ.193.35 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు.లి ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 6,451 ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.126 కోట్లు జమ చేశామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,39,760 కుటుంబాలకు రూ.135.92 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి మిషన్ కింద జిల్లాలోని 6,851 స్వయం సహాయక సంఘాలకు రూ.454.66 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 1,642 సంఘాలకు రూ.52.90 కోట్ల స్త్రీనిధి రుణాలు అందించామని చెప్పారు. 8,909 సంఘాలకు రూ.18.03 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 15 అద్దె ఆర్టీసీ బస్సులు, ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్, ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 5,668 మహిళా ఎంటర్‌ప్రైజ్‌లు స్థాపించబడ్డాయని పేర్కొన్నారు. రంగంపల్లి వీహబ్ కేంద్రం ద్వారా 376 మందికి శిక్షణ అందించామని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని తెలిపారు. నరేగా కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 456 మంది రైతులకు రూ.1.92 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద 1,54,598 మంది రైతులకు రూ.114.04 కోట్ల నిధులు జమ చేశామని చెప్పారు. 50 శాతం సబ్సిడీపై 6,900 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు బీమా కింద గత రెండు సంవత్సరాల్లో మరణించిన 1,002 మంది రైతు కుటుంబాలకు రూ.44.85 కోట్ల పరిహారం అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆరఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్ పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవల డిప్లమా కోర్సు ముగింపు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో జరిగింది. 40 మంది డీలర్లకు 48 వారాల పాటు ఈ శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని నమ్ముతారని, అందువల్ల రైతుల ద్వారా డీలర్లకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వపరమైన అవసరాలు, సూచనలు రైతుల వరకు చేరేందుకు డీలర్లు వారధిలా నిలవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, వాతావరణ అంచనాలను పరిస్థితులను వివరించాలని తెలిపారు. రైతు వేదికల్లో జరిగే సమావేశాలకు హాజరై ఎరువుల గురించిన అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు. విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయించరాదని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన 36 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ్ర, ఆత్మ పిడి చత్రు నాయక్, కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు, పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రసాద్, టి ఆర్ వి కే కోఆర్డినేటర్ హరికృష్ణ, దేశీ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ మమత, రైతు శిక్షణ కేంద్రం ఏడిఏ ఉషారాణి, ఏఈఓ ప్రణీత, కెవికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిది

- టియుడబ్ల్యూజె (హెచ్-143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా
- ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిదనిటియుడబ్ల్యూజె (హెచ్-143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టియుడబ్ల్యూజె (హెచ్-143) వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం కోరుట్ల బస్టాప్ నుంచి తిప్పాపూర్ మెయిన్ బస్టాండ్ మీదుగా అమరవీరు స్థూపం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అమర్పించిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. వారి పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రసూల్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, గౌరవ సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు దేవరాజు, విష్ణు, క్యాషియర్ పంపరి నాగరాజు, సహాయ కార్యదర్శి ఫహద్, జిల్లా సభ్యుడు కంటాల విజయ్, ప్రచార కార్యదర్శి దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, షబ్బీర్, గంగాధర్, పండగ స్వామి, సంటి రాజేందర్, ఆసిమ్, నవీన్, వరి లక్ష్మినారాయణ, రాము, ప్రసాద్, శ్రీకాంత్, బొడుసు రవికుమార్, బూర్ల సందీప్, శ్రీధర్, సంతోష్, గడ్డం రవి, అజారోద్దీన్ తదితరులున్నారు.



# గుండా సురేందర్ చూపు సజీవం

## నేత్రదానంతో ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన గుండా సురేందర్ (56) మంగళవారం రోజున వడ దెబ్బతో మృతి చెందారు. గర్రెపల్లి వెంకటేశ్వర్లు,గుండా సాయిరాం, చిదురాల శ్రీనివాస్ ఇచ్చిన సమాచారము మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ఎల్వీ ప్రసాద్ఐ బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపించారు.గుండా సురేందర్ నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య అనిత, కుమారుడు సంజయ్, కూతురు సోనీ , కుటుంబ సభ్యులకు,సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ , వంగల రమేష్ , గుండా సాయిరాం లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఈనెల 5న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి

## డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;




ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నా, ర్యాలీలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా, ర్యాలీకి సంబంధించిన కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం జమ్మికుంట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, వేలాది గ్రామీణ పాఠశాలల మూసివేతకు దారితీసే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల స్థాపనను విరమించుకోవాలని, జీవో నెం.25ను ఉపసంహరించుకుని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే, ఈహెచ్ఎస్ అమలుకు సంబంధించి ఎలాంటి విధివిధానాలు రూపొందించకుండానే, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకోకుండానే మే నెల వేతనాల నుంచి ఈహెచ్ఎస్ ప్రీమియం మినహాయించడం అన్యాయమని అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జమ్మికుంట మండల అధ్యక్షుడు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి సంపత్, టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు కె. తిరుపతి, జెడ్పీహెచ్ఎస్ జమ్మికుంట ప్రధానోపాధ్యాయులు సురేష్, డీటీఎఫ్ నాయకులు ఎం. సదానందం, ఎం. శ్రీనివాస్, హరీష్ కుమార్, ప్రేమలత, పద్మ, శైలజ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు

## - అభివృద్ధి దిశగా అడుగులు

**కమలాపూర్: ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కమలాపూర్ మండల వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కె. శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి జరిగిన సుదీర్ఘ పోరాటాన్ని, అమరవీరుల త్యాగాలను ఎంపీడీవో బాబు గుర్తుచేశారు."అరవై ఏళ్ల కల సాకారమై పదేళ్లు దాటింది. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, అభివృద్ధి ఆనాటి ఉద్యమ ఫలితమే అని ఎంపీడీవో కొనియాడారు.ఇక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు పబ్బు సతీష్, నకిర్త రాజు, బండి వనజ కళాధర్, కత్తి రమేష్, కుమార్ తదితరులు గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేసి, విద్యార్థులతో తెలంగాణ ఉద్యమ గీతాలను ఆలపింపజేశారు. గూడూరు గ్రామ సభ - పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గూడూరు గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ,"స్వచ్ఛ తెలంగాణ - స్వచ్ఛ గ్రామం" లక్ష్యంగా ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, ఈవేస్ట్ అని నాలుగు రకాలుగా వేరు చేయాలని వివరించారు."ప్రతిరోజూ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేరుచేసిన చెత్తను మాత్రమే అందులో వేయాలి. ఆ చెత్తను నేరుగా డంపింగ్ యార్డుకు తరలించి, ఎరువుగా మారుస్తాం. మీ సహకారం ఉంటేనే మన గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం" అని ప్రజలను కోరారు.




అనంతరం సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి గ్రామ పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, సోప్స్, షూస్ అందజేసి వారి సేవలను అభినందించారు. బడిబాట కార్యక్రమానికి శ్రీకారం అదే వేదికపై ప్రధానోపాధ్యాయురాలు వాణి"బడిబాట్ట కార్యక్రమంలో భాగంగా"మన ఊరి బడి - మన బాధ్యత. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, డిజిటల్ తరగతులు అన్నీ ఉన్నాయి. మీ పిల్లలను ప్రైవేట్ బదులకు పంపి అప్పులపాలు కాకండి. మన ప్రభుత్వ బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయండి" అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ విధంగా కమలాపూర్ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేవలం జెండా పండుగలా కాకుండా, ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తూ, గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, విద్య వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం నింపేలా సాగాయి. "అమరుల ఆశయాల సాధనకు, బంగారు తెలంగాణ నిర్మాణానికి మనమంతా పునరంకితం అవుదాం" అనే సంకల్పంతో కార్యక్రమాలు దిగ్విజయంగా ముగిశాయి. ఇట్టి కార్యక్రమంలో ఆయా కార్యాలయంల సిబ్బంది, అధికారులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యాకారుల పోరాట ఫలితంగా అమవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ ర్నాష్ట్ర ఆవిర్భవించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా యావత్తు ప్రజానికానికి శుభాకాంక్షలు తెలియజేశారు.వేలాది మంది అమరులయ్యారని, లక్షలాది మంది విద్యార్థులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ ఉద్యమం వైపు ప్రపంచం చూసిందని, అదొక మహా విప్లవమని అన్నారు. తెలంగాణ యువత , మన హక్కులను కాపాడుకుంటూనే మన బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలనీ తెలిపారు. విద్యను ఆయుధంగా, జ్ఞానాన్ని శక్తిగా చేసుకుని తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమకారులు అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఈ అంశాన్ని ఆరు గ్యారంటీల్లో చేర్చి గౌరవించిందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా నిలువాలని కేకే కమిటీనీ కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కమిటీ ముఖ్యంగా ఉద్యమకారులను గుర్తించేందుకు 4 కేటగిరీలుగా ఎంపిక చేస్తామని తెలిపిందనీ అన్నారు. ఒకటో క్యాటగిరీలో అమరవీరులు, రెండో క్యాటగిరీలో ఉద్యమంలో గాయాల పాలైన వారు, మూడో క్యాటగిరీలో కేసుల పాలు అయిన వారు, నాలుగో క్యాటగిరీలో ఉద్యమంలో క్షేత్ర స్థాయిలో పని చేసిన వారిని గుర్తించి వారికి ఏ రకమైన గౌరవం సహాయం చేయాలో కమిటీ నిర్ణయించి, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుందని ఈ సందర్భంగా తెలపారు. ముఖ్యంగా నాలుగో క్యాటగిరీ వారి గురించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి చేస్తుందని రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కటి సంజీవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజు, జీడి మల్లేష్, కుమార్, టఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఆరే రమేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మద్దూరి శంకరయ్య, రామ్ రాజబాబు, నర్రా భూమిరెడ్డి, కారింగుల రాజేందర్, శ్యామ్, పాతకాల ఓదెలు, రచ్చ గణేష్, ఎగేత కొమురయ్య,ఏభూషి ఓదెలు,బిట్ల శ్రీను, కొంగాని రవీందర్,సమ్మయ్య, మోతే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఎందరో అమరుల త్యాగఫలం నేటి తెలంగాణ. ఆ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజూరాబాద్, వీణవంక, ఇల్లందుకుంట, కమలాపూర్ మండలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రోంటాల సుహాసినిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జమ్మికుంటలో చైర్మెన్ మొలుగు ప్రశాంత్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి గాంధీ చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్థూపం వద్ద ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అమరులైన అమరవీరులకు నివాళులర్పించి, గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ప్రజలకు యావత్ తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపారు. నాడు విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం కొట్లాడి కేసులో పాలై పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం జరిగిందని ఆ నాటి రోజులు గుర్తుచేసుకున్నారు. నేడు పట్టణ ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్ గా ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకరంగా భావిస్తూ తెలంగాణ కోసం అమరులైన విద్యార్థులను స్మరించుకుంటూ అమరులకు నివాళులర్పించి వీరులారా వందనం అంటూ గేయాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ ఆలపించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్స్, కార్యాలయ సిబ్బంది తెలంగాణ ఉద్యమకారులు పలువురు పాల్గొన్నారు.



# గూడూరులో పంట అవశేషాల దహనంపై ఏఈఓ ప్రశాంత్ అవగాహన

కమలాపూర్: ప్రభాత వార్త .



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నేడు ఏఈఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో పంట అవశేషాలు కాల్చవద్దని అవగాహన సదస్సు జరిగింది. గడ్డి, కాడలను తగులబెడితే నేలలోని పోషకాలు, వానపాములు, మిత్ర సూక్ష్మజీవులు నశించి భూమి సారం దెబ్బతింటుందని ఆయన వివరించారు. దీనివల్ల గాలి కలుషితమై ఆస్తమా, కంటి సమస్యలు వస్తాయని, కొన్నిసార్లు మంటలు వ్యాపించి ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. బదులుగా అవశేషాలను రోటావేటర్‌తో దున్ని సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని, కంపోస్టు చేసుకోవాలని సూచించారు. మల్చర్, హ్యాపీ సీడర్లపై ప్రభుత్వ సబ్సిడీ ఉందని తెలిపారు. గూడూరు యువత స్పందిస్తూ ఇక తమ పొలాల్లో గడ్డి కాల్చబోమని, గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తామని మాట ఇచ్చారు. "నేలను కాల్చొద్దు, భవిష్యత్తును కాపాడదాం" అనే నినాదంతో కార్యక్రమం ముగించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని యువత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కమలాపూర్: ప్రభాతవార్త.



హుజూరాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకుడు మోటం కుమారస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. డీసీసీ జనరల్ సెక్రటరీ మట్ల రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ, విద్యార్థుల బలిదానాలను చూసి సోనియా గాంధీ ఆంధ్రలో పార్టీకి నష్టమని తెలిసినా తెలంగాణ ఇచ్చారని, రాష్ట్రం కోసం అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్ పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రే దాడికి గురయ్యారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీరాణి, వైస్ చైర్మన్ దేశిని ఇల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, యూత్ నాయకుడు చెరాల రోహిత్ కుమార్, భాష బోయిన రమేష్, గాలిబ్ నవీన్,కొండపాక మనీష్ తో,పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్రను స్మరించుకుంటూ, ఆరు గ్యారంటీలతో ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తోందని నాయకులు పేర్కొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యములో.... రాష్ట్ర అవతారణ దినోత్సవ వేడుకలు.

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండల కేంద్రంలో మంగళ వారం బి ఆర్ ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు,గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 14 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ ము,బలిదానాల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,నేతలు రాయిశెట్టి శ్రీనివాస్, ఫోరం మధు, ఒరం క్రాంతి, నీల శ్రీకాంత్, వార్డు సభ్యుడు భోగం అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఘనత

బాసర ట్రిపుల్ ఐటీలో ఇప్పల్ నర్సింగాపూర్ అమ్మాయికి సీటు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కష్టపడి చదివితే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అద్భుతాలు సృష్టించగలరని హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని నిరూపించింది. గ్రామానికి చెందిన కల్లెపు అభినయశ్రీ ప్రతిష్ఠాత్మక బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి, తన తల్లిదండ్రులకు, గ్రామానికి, చదివిన పాఠశాలకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చింది. ప్రభుత్వ విద్యపై నమ్మకం అభినయశ్రీ స్థానిక ఇప్పల్ నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత విద్యను అభ్యసించింది. మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభ కనబరిచిన ఆమె, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించింది. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన, నాణ్యమైన విద్య లభిస్తుందని అభినయశ్రీ సాధించిన విజయమే ప్రత్యక్ష ఉదాహరణ (తార్కాణం) అని స్థానికులు, విద్యాభిమానులు కొనియాడారు. అభినయశ్రీ సాధించిన ఘన విజయాన్ని



పురస్కరించుకుని ఇప్పల్ నర్సింగాపూర్ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాఠశాల తరపున ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభినయశ్రీని, ఆమె తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. అభినయశ్రీ మొదటి నుండి చదువులో చురుగ్గా ఉండేదని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ రంగంలోనూ తక్కువ కాదని ఆమె నిరూపించిందని, రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నామని అని ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రముఖులు, తోటి విద్యార్థులు పాల్గొని అభినయశ్రీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంగా జాతీయ జెండా ఆవిష్కరణ

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆఫీసు ముందు పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ మొదటి దశ ఉద్యమం ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 లోనే పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిందని, అప్పుడు 369 మంది ప్రాణాలు అర్పించారన్నారు. మలిదశ ఉద్యమంలో కూడా దాదాపు పన్నెండు వందల మంది యువకులు, విద్యార్థుల ప్రాణాలు త్యాగం చేస్తుంటే బిజెపి నేత తెలంగాణ చిన్నమ్మ గా పేరుగాంచిన లోకసభ ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ తెలంగాణ బిల్లు పెడితే బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ ప్రజలకు భరోసా ఇచ్చారని, బిజెపి పార్టీ సపోర్ట్ లేకుండా తెలంగాణ కల సాకారం అయ్యేది కాదని, తెలంగాణ ఏర్పాటు లో బిజెపి కీలకపాత్ర పోషించిందని, 2013 సం,లో పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెడితే బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలిపి తెలంగాణ కల నిజం చేసిందని తెలిపారు. ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని 1999 బిజెపి పార్టీ ప్రకటించిందని గుర్తు చేశారు, తెలంగాణ సెంటిమెంట్ తో అధికారం చేపట్టిన కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలను దోచుకుందని, ఇప్పుడు రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు, నిరుపేదలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, సీనియర్ నాయకులు టంగుటూరి రాజ్ కుమార్, ఆడువాల కుమార్, కేస స్వరూప, కొండ్లె నగేష్, సతీష్, ఆకుల తిరుపతి, పోచయ్య, యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగాభవాని, ఇటుకాల స్వరూప, లక్ష్మి, పల్లపు రవి, మైనారిటీ మోర్చ అధ్యక్షులు నసీరుద్దీన్, అప్పం మధు, బూత్ అధ్యక్షులు ఉడుగుల మహేందర్, వెంకట్రాజం, అప్పాల రవిందర్, బొజ్జ శరత్, ఆవుల తిరుపతి యాదవ్, యాంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్ల నీటి ఎద్దడిలో పట్టణ ప్రజలు సహకరించాలి

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...




**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** ఎండాకాలం దృష్ట్యా నల్లనీటి ఎద్దడి విషయంలో పట్టణ ప్రజలందరూ తమకు సహకరించాలనీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పట్టణ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నల్ల నీళ్ల విషయంలో కొంచెం కొరత ఉన్న విషయం వాస్తవం అని పట్టణ ప్రజలు నల్ల నీళ్లు వచ్చే సమయంలో మీరు నల్ల నీళ్లు పట్టుకున్న తర్వాత నల్లను డమ్మీతో మూసివేయాలనీ, ఖాళీ ప్లాట్ల లో నల్ల కనెక్షన్ ఉన్నచోట డమ్మీతో మూసివేయాలని సూచించారు. అలాగే ఏ వార్డులో నీటి సమస్య ఉన్న ట్యాంకర్ తో నీటి సరఫరా చేస్తున్నామని ఎవరికైన నీటి సమస్య ఉంటే స్థానిక కౌన్సిలర్ కు గానీ మాకు గానీ తెలిపితే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తామని ఈ విషయాన్ని అందరూ గమనించి సహకరించాలని తెలిపారు.

# రైతులారా వరి కొయ్యలను తగులబెట్టకండి.. పర్యావరణాన్ని కాపాడండి..

హుజూరాబాద్ బిసి జేఏసీ నాయకుల పిలుపు

**జమ్మికుంట,హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు హుజూరాబాద్ పట్టణానికి సమీపంలో ఉన్న వరి కొయ్యలను తగులబెట్టినటువంటి వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ కొంతమంది రైతులు అవగాహన లేకుండా తమ వ్యవసాయ క్షేత్రాలలోని వరి కొయ్యలను తగడపెట్టడం వల్ల వివిధ ప్రాంతాలలో వరి ధాన్యాలు అగ్ని జ్వాలలకు ఆహుతై తాము పండించిన పంట బూడిద పాలు అయ్యిందని అనేకమంది రైతులు కన్నీరు పెట్టుకోవడం తమ హృదయాలను ఎంతో కలచివేసిందని బీసీ జేఏసీ నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేసినారు వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు వరి కొయ్యలను తగులు పెట్టడం వలన వ్యవసాయ భూములు నిస్సారంగా మారడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని తగు శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉందని పేర్కొంటూ రైతులలో అవగాహన పెంపొందించి వరి పొలంలో వరి కొయ్యలను మురగబెట్టడం వలన భూమి సారవంతంగా మారి అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని రైతులలో అవగాహన కల్పించవలసిన బాధ్యత సంబంధిత వ్యవసాయ అధికారుల పైన ఉందని వారు సూచించారు. విద్యావంతులైనటువంటి రైతులు తమ తమ గ్రామాలలోని రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం వలన కలిగేటువంటి దుష్పరిణామాలను తెలియపరచి పర్యావరణాన్ని కాపాడవలసినటువంటి బాధ్యత వారి పైన ఉందని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, బీసీ నాయకులు మావునూరి ప్రవీణ్ కుమార్, పంజాల వెంకటేశ్వర్లు, నడిగోటి రమేష్, చిట్యాల భాను, కలకోటి శ్రీనివాస్, ములుగు సతీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## బేగంపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బదిలీ

ముత్తారం, ప్రభాతవార్త:

బేగంపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య బదిలీ అయ్యారు. గత 7 సంవత్సరాలుగా ఆయన బేగంపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఇక్కడ విధులు నిర్వహించారు. ఈ మేరకు అటవీ శాఖ ఉన్నతాధికారులు ఆయనను కల్వచర్ల సెక్షన్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా తన ఇక్కడ ఉద్యోగం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తోటి ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మైదంబండ క్లస్టర్ నూతన వ్యవసాయ విస్తరణ అధికారిగా బి.శశిధర్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మైదంబండ క్లస్టర్ నూతన వ్యవసాయ విస్తరణ అధికారిగా బి.శశిధర్ మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ వ్యవసాయ విస్తరణ అధికారినిగా విధులు నిర్వహించిన జి.హారిక మంథని మండలం పుట్టపాక క్లస్టర్‌కు బదిలీ అయ్యింది. ఆమె స్థానంలో బి.శశిధర్ బదిలీపై మైదంబండ క్లస్టర్‌కు బదిలీపై వచ్చి, బాధ్యతలను స్వీకరించారు.

## అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు దుస్తుల పంపిణీ


మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అవుతారని ప్రభుత్వం మొదటిసారిగా అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామస్తులు అందరూ అంగన్వాడి సెంటర్ కు పిల్లలను పంపియాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గాదె దివ్య, సంజీవరెడ్డి వార్డు సభ్యులు రజిత, కృష్ణవేణి, కీర్తన, అనిల్, గ్రామ కార్యదర్శి అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ౖ ఆయాలు అంగన్వాడి పిల్లలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త



మండలం చందనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యేరవెల్లి పురుషోత్తం రావు తల్లి లక్ష్మీకాంతమ్మ ఇటీవల మృతిచెందగా మంగళవారం దశదిన కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, మాజీ జెడ్పీటీసీ గంవెంకట రమణారెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్. మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యానాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

మంథని ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథనిలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీజా రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆరిపోద్దిన్, బస్సు డిపోలో డిఎం శ్రావణ్ కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో కార్యాలయ వద్ద పర్సన్ ఇంచార్జ్ కొత్త శ్రీనివాస్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ జెండా వద్ద మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి సోనియా నిర్ణయంతోనే రాష్ట్ర కల సాకారం

తెలంగాణ గళాన్ని ఢిల్లీకి వినిపించిన ఉద్యమ నేత

నేటి అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిల్ల

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగిరి మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగేపల్లి ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది అమరవీరుల త్యాగాలు, విద్యార్థుల ఉద్యమాలు, ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితమని అన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమే తెలంగాణ ఆవిర్భావానికి కారణమైందని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆమెను గౌరవంగా తెలంగాణ తల్లి గా అభివర్ణిస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంలో, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు బలమైన మద్దతు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవేన దివ్యా సుధాకర్, ఏల్లే రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య ఎరుకల బాబురావు, ఉప సర్పంచ్ యసం సతీష్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేగోళపు సంతోష్ వార్డు మెంబర్స్ భద్రపు శ్రీనివాస్, పందుల సోము, రాముని గోపాలకృష్ణ, గొల్లపల్లి నరేష్, మట్ట నర్సమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేగోళపు అంజయ్య ,వేగోళపు రాయమల్లు వేగోళపు బాపు, పొన్నం తిరుపతి, మడిపల్లి మొగిలి, ఈదునూరు త్రిమూర్తి ,గొల్లపల్లి రాయమల్లు, బొల్లంపల్లి మల్లయ్య, తాటి శ్రీనివాస్ చింతం మహేందర్, రామిండ్ల మోహన్, మల్ల పెల్లి రాజ్ కుమార్, ఎరుకల రాజశేఖర్, పెండం శ్రీనివాస్ ,తోట రమేష్ తొట్ల సదానందం, పొన్నం శ్రీనివాస్ ,రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగిరి మండలంలో ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పన్నూరు ఎక్స్ రోడ్ వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు సల్పాల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శంకేశి రవీందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో కెసిఆర్ పాత్రను వివరించి కెసిఆర్ ముఖ్యమంత్రి గా రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టి యావత్ దేశం తెలంగాణ వైపు చూసేలా అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో గొప్ప నాయకుడిగా, నిలిచాడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని గ్రామాలలో ప్రజలు, ముఖ్యంగా రైతులు కాంగ్రెస్ పార్టీనిఅసహ్యించుకుంటున్నారని మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఏ కావాలని రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మేదర బోయిన కుమార్ యాదవ్, కాపర బోయిన భాస్కర్, విజ్జగిరి భూమయ్య, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, మాదార పు కేశవరావు, బుద్దే ఉదయ్, చేలకల జవహర్, దామెర శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య గౌడ్, మెడగోని రాజన్న, అసం తిరుపతి, పొన్నం సదానందం, అశోక్, సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామగిరిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగిరి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామపంచాయతీ కార్యాలయల తో పాటు వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పర్ణాంది సుమన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో శైలజ రాణి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై తాడవేణ శ్రీనివాస్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కొమురయ్య, రైతు వేదికలో ఏవో చిందం శ్రీకాంత్, బేగంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ జాతీయ జెండాలను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆయా గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రుద్రపట్ల మానస, ఎంపీఓ సమ్మిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, కే మహేష్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, సర్పంచులు, పల్లె ప్రతిమ పివి రావు, కొండవేన దివ్య సుధాకర్, రేండ్ల శారద కుమారస్వామి, కొండ మంజుల శ్రీనివాస్, చిందం మహేష్,,సుంకరి మహేందర్, వనం రామచంద్ర రావు, ముస్కుల నరేందర్ రెడ్డి, మంథని చంటి, రొడ్డ మోనిక కుమార్, పుల్లెల భాగ్యలక్ష్మి ౖ కొమురయ్య, వీరగోని రమదేవి శ్రీనివాస్, ఇల్లందుల సంజీవ్ , తాండ్ర యమునా శ్రీనివాస్, కన్నూరిరవీందర్ తోపాటు ఆయా గ్రామాల ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**సిరిసిల్ల ప్రభాతవార్త**

సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ , రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయం పైన జాతీయ జెండాను బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారతీయ జనతా పార్టీ మొదటి నుంచే తన సంపూర్ణ మద్దతును ప్రకటించిందని, పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు మద్దతు తెలిపి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు పొన్నాల తిరుపతి, సిరికొండ శ్రీనివాస్ , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి , జిల్లా మీడియా కన్వీనర్ రాజురావు , జిల్లా ఆఫీస్ ఇన్చార్జ్ బాగయ్య ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొండ నరేష్ , మెరుగు శ్రీనివాస్ , బిజెపి సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు కొండ వర్షిని , ఉరవగోండ లక్ష్మి , మెరుగు మంజుల బిజెపి

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మారుతీ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లు గారి పద్మ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కాంగ్రెస్, బిజెపి పార్టీ కార్యాలయాల్లో అధ్యక్షులు హమీద్, కోడె రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఆయా కార్యాలయ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పతాకాన్ని ఆవిష్కరించారు.



సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జాతీయ జెండాను ఎగరవేశారు.బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు , గూడూరి ప్రవీణ్ , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు , మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, సెస్ డైరెక్టర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి పై దాడి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

వృద్ధురాలిపై దాడి చేసిన సంఘటన మంగళవారము సాయంత్రము గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ లో నివాసముంటున్న సాయబు గారి పుష్పలత ( 60) వృద్ధురాలుపై గుర్తుతెలియ వ్యక్తి దాడి చేశారు. ఇంట్లో వృద్ధురాలు ఒంటరిగా ఉంటున్న విషయాన్ని గమనించి యువకుడు దాడికి పాల్పడ్డాడు. యువకుడు దొంగతనానికి ఇంట్లోకి వెళ్లి వృద్ధురాలు ప్రతిఘటించడంతో దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. తలపై బలంగా దాడి చేయడం వృద్ధురాలికి తీవ్ర రక్తస్రావం అయింది. అప్పుడే ఇంటికి వచ్చిన కుమారుడు తీవ్ర గాయాలతో ఉన్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం అందించి తక్షణం ఆసుపత్రికి తరలించారు.

దొంగతనానికి వచ్చి వృద్ధురాలిపై దాడి చేసినట్లు తెలిసింది. అనుమానిత యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాల

### నేతకార్మికులకు చేతి నిండా పని వేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులుసొంత ఇంటి కల సాకారం

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పోలీస్ భవనం సమీపంలోని పరేడ్ గ్రౌండ్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడం, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడంలో ప్రజలను భాగస్వామ్యులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లాలో మార్చి 6 వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చందుర్తి మండలంలో ప్రారంభించుకోవడం జరిగిందని మార్చి 12 వ తేదీన జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 2 వ తేదీన గ్రామ సభలను, మున్సిపాలిటీల్లో వార్డు సభలను నిర్వహించుకున్నామని ఏప్రిల్ 16 వ తేదీన మండల స్థాయి, మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయి, మే 22వ తేదీన జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, త్వరలో అమలు చేయనున్న పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద 10 ప్రధాన అంశాలలో ఇప్పటివరకు 9 కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మార్చి 6 నుండి 15 వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాలలో 496 ఫైల్ ల క్లియరెన్స్ చేపట్టడం జరిగిందని పరిసరాల పరిశుభ్రత కింద 1 వేయి 590 కిలోమీటర్ల రోడ్లు, 1 వేయి 242 కిలోమీటర్ల మురికి కాలువలు, 500 పై బడిన ఖాళీ ప్రదేశాలు శుభ్రం చేయడం జరిగిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 6 నుండి 11 వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించి, ఆహార భద్రత, మాతృ పరిరక్షణ, ఎయిడ్స్ నివారణ, మత్తు పదార్థాల అలవాట్ల వల్ల కలిగే అనర్థాలు, హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, యోగా విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఏప్రిల్ 13 నుండి 18వ తేదీ వరకు అరైవ్ అలైవ్ వారోత్సవాలను నిర్వహించి రహదారి భద్రత అవగాహన కార్యకమాలు 306 బృందాలతో నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఏప్రిల్ 20 నుండి 26 వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహించి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పరిశుభ్రత, మరమ్మత్తుల పనులను పూర్తిచేశామని వెల్లడించారు.

ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ వరకు పిల్లల భద్రత, రక్షణ, నో డ్రగ్స్ వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని సైబర్ నేరాలు, యుక్త వయసు అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల నివారణ, అనాథ పిల్లల భద్రత, బాల భరోసా, మాదక ద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. మే 4 నుండి 9వ తేదీ వరకు వ్యవసాయ వారోత్సవాల్లో భాగంగా నేలల ఆరోగ్యం, ఎరువుల వాడకం, సన్న వడ్లు, కూరగాయలు, ఆయిల్ పామ్, తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ రుణాలపై రైతులకు సదస్సులు నిర్వహించామని

మే 11 నుండి 16వ తేదీ వరకు విద్యా వారోత్సవాలను నిర్వహించి 9 పీఎంశ్రీ, ఒక కేజీబీవీ విద్యాలయాల్లో 763 మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు పాఠశాల విద్యా కార్యక్రమాలపై సమావేశాలను గ్రంథాలయ దినోత్సవం, విద్యా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేయడం జరిగిందని తెలిపారు.

మే 18 నుండి 23వ తేదీ వరకు యువజన, క్రీడలు, పర్యాటక వారోత్సవాల్లో భాగంగా విద్యతో పాటు కళలు, క్రీడల యొక్క ప్రాముఖ్యత తెలియజేసి, యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. 24 కంపెనీలతో నిర్వహించిన జాబ్ మేళా లో 358 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోగా, 31 మందికి వెంటనే నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. మే 25 నుండి 30 వ తేదీ వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్వహించి 113 గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, నిర్మాణాలు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని 13 అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మెప్మా ద్వారా లక్ష మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని పోషణ మిషన్, బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు, పోష్ చట్టంపై మహిళలలో చైతన్యం కల్పించడం జరిగింది. మెగ్గా రుణమేళాను నిర్వహించి 676 స్వయం సహాయక బృందాలకు 47 కోట్ల 33 లక్షల రుణాలను అందజేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా మార్చి 2024 నుంచి ఏప్రిల్ 2026 వరకు మొత్తం 25 లక్షల 85 వేల 552 జీరో బిల్లులు జారీ చేసి, . జిల్లాలోని 8 వేల 96 సంఘాలకు గానూ ఇప్పటివరకు 337 సంఘాలకు 40 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగిందని స్త్రీనిధి ద్వారా 5 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని 12 మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు ఇప్పించి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1 లక్షా 15 వేల 820 మంది లబ్దిదారులకు ప్రతి నెల 23 కోట్ల 34 లక్షల ఆసరా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆది శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



17వ పోలీస్ బెటాలియన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా సర్దాపూర్ 17వ బెటాలియంలో జాతీయ జెండాను బెటాలియన్ కమాండెంట్ సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం అయిన రోజు అని,ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి గొంతెత్తి నినాదించారు.జయశంకర్ సార్, కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి మహా వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేశారని వారి కృషి ఫలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడిందని తెలియజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సదర్భంగా ఉద్యోగములో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బెటాలియన్ కమాండెంట్ గారు ప్రశాంశాపత్రాలు అందజేసి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సంజీవ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెస్ అధ్యక్షులు చిక్కాల రామారావు గారు, వైస్ చైర్మన్ దార్ల సందీప్ గారు, కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజం మాట్లాడితే సస్పెండా

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



కాంగ్రెస్ నాయకులపై నిజాలు మాట్లాడటం తప్పా అని పార్టీ నుండి రెండు రోజుల క్రితం సస్పెండ్ కు గురైన గాలిపెల్లి గ్రామానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి మంగళవారం తన ఆవేదనను వెలిబుచ్చా రు.మండల కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయన్నారు.మండల నాయకపడ్డారు.నన్ను సస్పెండ్ చేసే స్థాయి మండల అధ్యక్షుడిది కాదన్నారు.పార్టీని నడపడం చేతకాని వారు పదవుల్లో కూర్చొని పైరవీలు,కమీషన్లు చూసుకుంటున్నారని విమర్శించారు.షాడో రాజకీయాలతో మండలాన్ని భ్రష్టు పట్టిస్తున్న ముగ్గురు నాయకులకు రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు,ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.డబ్బు సంచులు మోసే వాళ్లకు పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు.గాలిపల్లి ప్యాక్స్ చైర్మన్ పదవిని అమ్మకానికి బెట్టారని ఆవేదన చెందారు.రైతులను మోసం చేసిన వారిని పార్టీలో చేర్చుకుని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.అనేక మంది రైతులను ముంచిన అవినీతిపరులను భుజాన వేసుకునే పార్టీలో నేను ఉండనని ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట నమ్మి వచ్చి పార్టీ కోసం పని చేశానని,ప్రశ్నించినందుకే సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు.కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు లేదన్నారు.జెండా మోసిన పేద కార్యకర్తలు నలిగిపోతున్నారని, నిజం మాట్లాడే గొంతును ఎవరూ ఆపలేరు అంటూ బద్దం ఎల్లారెడ్డి స్పష్టం చేశారు.సస్పెన్షన్ కు గురైన ఎల్లారెడ్డి ఘాటు వ్యాఖ్యలు ఎక్కడికి దారి తీస్తాయోనని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## ఇల్లంతకుంటలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రములో తహసీల్దార్ రాచకట్ల సురేష్,రక్షక భట కార్యాలయములో ఎస్ ఐ అశోక్ తో పాటు వివిధ శాఖల అధికారులు,ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,గ్రామాల సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,దేశభక్తి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ప్రసంగించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములో 26 గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహసీల్ కార్యాలయములో పోలీస్ వందన స్వీకరణ నడుమ తహసిల్దార్ డి.రాజమల్లు ,ఎంపిడిఓ లో ఎంపిడిఓ కత్తి శ్రీధర్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఆవుల తిరుపతి,మండల విద్యాధికారి కార్యాలయంలో ఎస్.శోభారాణి,ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ లలో సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార క్రమములో వీణవంక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసారపు సరోజన,రెవెన్యూ పరిశీలకులు నరసయ్య,రవితో పాటు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన అధికారులకు వీడ్కోలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;





గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ అధికారులు జె వాణి, సీనియర్ అసిస్టెంట్ ,పి మహేష్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ , కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిలు శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లలో, పట్టణాన్ని స్వుధరీకరణలో కృషి చేసిన వారిలో వాణి, మహేష్ లు ప్రముఖం అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మహమ్మద్ ముంతాజ్ అలీ జావేద్, మేనేజర్ జి రాజిరెడ్డి, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, టిపిఎస్ రాజ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలము లో నీ ఎలబాక గ్రామములో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీల దాహార్తిని తీర్చేందుకు మంగళవారం ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉట్ల దేవయ్య గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం ఆధ్వర్యములో రెండు వందల మంది కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఐలోని తో గ్రామస్థులు పాల్గొన్నారు.



# బర్దిపూర్ బాబా మాయాజాలం

### సంతానం పేరిట రూ. లక్షల్లో వసూళ్లు..

### నమ్మించి మోసం చేసిన ముఠాపై పోలీస్ కేసు!

### భక్తి ముసుగులో నమ్మకాల వ్యాపారం..

### అమాయకులే లక్ష్యం !



**ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్ గ్రామంలో ఓ స్వయంప్రకటిత భూతవైద్యుడి వ్యవహారం స్థానికంగా కలకలం రేపుతోంది. దేవుడు వస్తాడు.. దయ్యం పోతుంది.. కుటుంబ సమస్యలు తీరుతాయి.. సంతానం కలుగుతుంది“ అంటూ ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు, కుటుంబ ఇబ్బందుల్లో ఉన్నవారే ప్రధాన లక్ష్యంగా ఈ మాయాజాలం సాగుతోంది. వైద్యపరమైన సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు వెతకాల్సింది పోయి, పూజలు, తాయెత్తులు, ప్రత్యేక కార్యక్రమాల వైపు ప్రజలను మళ్లిస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### పూనకాలు.. తావీజులు..జంతుబలుల పేరిట భారీ వసూళ్లు!

ప్రతి శుక్రవారం బర్దిపూర్ పరిధిలోని బోలేనాథ్ కర్బుల దేవాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాల పేరుతో పెద్ద సంఖ్యలో ప్రజలను తరలిస్తున్నట్లు సమాచారం. కొందరికి పూనకాలు వస్తున్నట్లుగా నటించడం, తావీజులు కట్టించడం, విభూతి ఇవ్వడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఇక్కడ జోరుగా సాగుతున్నాయి. కొన్నిచోట్ల జంతుబలులు కూడా జరుగు తున్నాయనే ప్రచారం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ కార్యక్రమాలను చూసి ప్రభావితమవుతున్న అమాయక ప్రజలు తమ సమస్యలకు ఇవే పరిష్కారమని నమ్ముతున్నారు. ఏడాది తిరగకముందే సంతానం కలుగుతుందని, అదృష్టం మారిపోతుందని చెప్పే మాటలను నమ్మి పేద కుటుంబాలు అప్పులు చేసి మరీ వీరికి డబ్బులు సమర్పించుకుంటున్నారు.

### రంగంలోకి అనుచరుల నెట్‌వర్క్.. వీడీసీ మద్దతుపై అనుమానాలు!



ఈ నమ్మకాల వ్యాపారంలో సదరు బాబా వెనుక కొందరు అనుచరుల పాత్ర కూడా కీలకంగా ఉందని తెలుస్తోంది. కొత్తగా వచ్చే భక్తులను ప్రోత్సహించడం, బాబా వద్దకు తీసుకు రావడం, ఆయన మహిమలను రంగురంగులుగా ప్రచారం చేయడం వంటి బాధ్యతలను కొందరు అనుచరులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా, గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యుల్లో కొందరు కూడా ఈ కార్యక్రమాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తి వేరు, మూఢనమ్మకాలు వేరు అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని, సమస్యలకు శాస్త్రీయ, చట్టబద్ధ మార్గాలనే ఆశ్రయించాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. వెలుగులోకి వచ్చిన బాధితురాలి ఉదంతం: సంతానం పేరిట రూ. 80 వేలకు పైగా లూటీ! ఈ మోసపూరిత వ్యవహారానికి సంబంధించి నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన జంగిటి భార్గవి (26), ఆమె భర్త రాజేశ్వర్ (ముదిరాజ్) కథనం ప్రకారం.. వివాహమై ఏడేళ్లు గడిచినా సంతానం కలగకపోవడంతో వారు మెట్‌పల్లిలోని ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం మండలం బర్తీపూర్ గ్రామానికి చెందిన కిరణ్, అఖిల్ అనే వ్యక్తులు రాజేశ్వర్‌కు పరిచయమయ్యారు. తమ గ్రామంలో ఖిసొంటి మోహన్‌ఖి అనే శక్తివంతమైన బాబా ఉన్నాడని, తాము అతని అనుచరులమని నమ్మబలికారు. బాబా చేత పూజలు చేయిస్తే ఖచ్చితంగా సంతానం కలుగుతుందని ఆశ చూపారు.బాబాను కలవగా పూజ సామాగ్రి కోసం రూ. 50,000 డిమాండ్ చేయగా, బాధితులు ముందుగా రూ. 40,000 చెల్లించారు. దీంతో 30.11.2024 నాడు మోహన్ బాబా తన అనుచరులతో కలిసి బాధితురాలి ఇంటికి వెళ్లి పూజలు చేశాడు. ఆ తర్వాత ప్రతి శుక్రవారం బర్తీపూర్‌లోని బోలేనాథ్ కర్బల దేవాలయానికి రప్పించుకున్నారు. ఆ తర్వాత మరికొన్ని రోజులకు మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయగా, అంత డబ్బు లేక బాధితులు నగదు రూపంలో రూ. 40,116 లను అనుచరులు కిరణ్, అఖిల్ చేతిలో పెట్టారు.

### బాబా ముఠాపై కేసు నమోదు: ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్.

పూజలు చేసి ఏడాది గడిచినా సంతానం కలగకపోవడంతో, మోసపోయామని గ్రహించిన భార్గవి, రాజేశ్వర్ దంపతులు తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని బాబాను, అతని అనుచరులను నిలదీశారు. దాంతో ఆగ్రహానికి గురైన మోహన్ బాబా, కిరణ్, అఖిల్ లు దంపతులను చంపుతామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై బాధితురాలు భార్గవి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ప్రధాన నిందితుడు సొంటి మోహన్ బాబాతో పాటు అతని అనుచరులు కిరణ్, అ ఖిల్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.భక్తి పేరిట జరిగే ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఏదైనా అనారోగ్యం లేదా సంతాన సమస్యలు ఉంటే అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని పోలీసులు, సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## తప్పు ఒప్పుకు తంటాలు..! గోడలపై రేకులు వేసే యత్నం..?

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ఇవి ఇళ్ళే నట..! ప్రికాస్ట్ గోడల నిర్మాణానికి ఇంటి నంబర్ లు కేటాయింపు అనే కథనం ప్రభాతవార్త లో మంగళవారం ప్రచురితం కాగా.. కార్యదర్శి చేసిన తప్పుకు అధికారులు చర్యలు తీసుకోకపోగా..పంచాయతీ కార్యదర్శి తరపున ఇంటి నంబర్లు తీసుకున్న వ్యక్తులు,కొందరు నాయకులు తప్పు ను ఒప్పు చేయడానికి ప్రికాస్ట్ గోడలపై రేకులు వేసే ప్రయత్నం చేసి, నానా తంటాలు పడి విఫలం అయినట్లు సమాచారం.గొడవలెందుకు రాజీ పడదాం అని సదరు స్థలం యజమానిని పలువురు సంప్రదించినట్లు తెలిసింది.ఏది ఏమైనా న్యాయం కోసం పోరాడిన వ్యక్తికి న్యాయం జరిగే అవకాశం లేదని, తప్పు చేసిన అధికారులకే అండదండలు ఉన్నాయని పలువురు పలురకాలుగా చర్చించు కుంటుండగా..అక్రమంగా ఇంటి నంబర్ కేటాయించిన కార్యదర్శి పై ఉన్నతాధికారుల చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాలి మరీ.



## భాధ్యతలు చేపట్టిన గ్రామకార్యదర్శులు

మేళ్ళచేరువు జూన్ 2 ప్రభాతవార్త:

బదిలీలపై మండలానికి వచ్చిన వివిధ గ్రామాల కార్యదర్శులు మంగళవారంనాడు బాధ్యతలు చేపట్టారు. హేమ్లాతండ గ్రామ పంచాయితీలో గ్రామకార్యదర్శిగా పొనుగోటి అక్షయతేజ, కప్పలకుంట తండాలో గుగులోతు గోపి, కందిబండలో నందిరెడ్డి సిసింద్రీకుమారి, రేవూరో పచ్చిపాల వెంకటేశ్వర్లు, రామాపురంలో రెడ్డిపల్లి వెంకటేశ్వర్లు, రామాంజనేయతండాలో జూలూరి స్వాతి, వెంకటరామాపురంలో నేర్నకంటి పద్మ, గ్రామకార్యదర్శులుగా బాద్యతలను చేపట్టారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో బిఆరఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా వెంకట రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, కె సి ఆర్ అమరణ నిరాహార దీక్షతో తెలంగాణ సిద్ధించిందన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అప్పటి సిఎం కె సి ఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ రానున్నది బి ఆర్ ఎస్ పాలనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి , బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బియ్యని రాజు, మాజీ ఉప సర్పంచ్ శంకర్, నాయకులు బియ్యని రమేష్, బియ్యని శ్రీనివాస్, కండె రమేష్, అటాల శ్రీకాంత్, ఎర్రం రాజు, ధర భూమయ్య, ఎర్రం దేవేందర్, ఎర్రం కిట్టు, రమాకాంత్, బియ్యని మొగిలి, ఎర్రం మహేందర్ తదితరులున్నారు.

## పేకాట శిబిరం పై దాడి

**7గురు అరెస్టు**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



నగరంలోని పోచమ్మ వాడ లో ఒక ఇంట్లో "మూడు ముక్కల పేకాట" జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 23000 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలోమంగనూరు రఘు, కురుమిళ్ళ నవీన్, రంగ సతీష్, చిప్ప శంకర్, దూస సంజీవ్, అన్నాడి రామ్ ధర్మేందర్ రెడ్డి, తాటి మధుసూదన్ రావు లు పట్టుబడ్డారు.మరో నిందితుడు వెల్దండి సదానందం పరారయ్యాడు.వీరిపైతెలంగాణ గేమింగ్ చట్టం, 1974 లోని సెక్షన్ 3 మరియు 4 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు తెలిపారు.

## మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం

### షీ టీమ్ సేవలు అద్భుతంసీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, మరే ఇతర వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటుంటే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సీపీ గౌష్ ఆలం తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ విభాగాలు నిరంతరం పనిచేస్తున్నాయని.. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో మహిళలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మే నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా 8 క్రిమినల్ కేసులు, 19 పెట్టీ కేసులు నమోదు చేశామని, 70 హాట్‌స్పాట్‌లపై నిఘా ఉంచి 35 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 8712670759 నంబర్‌కు గానీ, డయల్ 100/112 కు గానీ సంప్రదించాలని, అలాగే ఒంటరి ప్రయాణాల్లో భద్రత కోసం టి సేఫ్ యాప్ వినియోగించుకోవాలని కోరారు.

## తెలంగాణ అవతరణ సంబరాలు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రులు అజహరుద్దీన్, వడ్లూరి లక్ష్మణ్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జగిత్యాలలో ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజహరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ, దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు మంత్రులకు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో, ముఖ్యంగా ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని నాయకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాజసంఘువుడు పరామర్శించిన వ్యాపారవేత్త శ్రీనివాస గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్, మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్‌ను ప్రముఖ వ్యాపారవేత్త, జగిత్యాల దుర్గా టాకీస్ అధినేత గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేశం గౌడ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను పాటిస్తూ ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షి ంచారు. రాజేశం గౌడ్ త్వరితగతిన పూర్తి స్వస్థత చేకూరి, తిరిగి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రి అజారుద్దీన్‌చే విద్యార్థుల ప్రశంస పత్రాలు అందజేత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మైనారిటీ సంక్షేమ మంత్రి వర్యులు అజారుద్దీన్ చే పర్యావరణ పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అత్యుత్తమ పాఠశాలలకు ప్రశంస పత్రాలు అందజేతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులలో పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి పాఠశాలల్లో వేసవి శిబిరాల సమయంలో పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా వేసవి శిబిరాలలో అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించిన పనితీరుకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రివర్యులు మొహమ్మద్ అజహరుద్దీన్ జగిత్యాల జిల్లాలోని. పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్. పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలికలు) కోరు కేజిబివి మేడిపల్లి. పీఎంశ్రీ టీజీఎంఎస్ వెల్గటూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గారు, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ , జిల్లా విద్యాధికారి రాము సెక్టోరల్ అధికారి చిప్ప సత్యనారాయణ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ గారు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి బీజేపీ తోనే సాధ్యం

**రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ భోగ శ్రావణి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ అభివృద్ధి బీజేపీతోన సాధ్యమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నియోజకవర్గ ఇన్చార్జి బోగ శ్రావణి లు పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేకమంది ఉద్యమకారుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ బాటలోనే నడుస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆకర్షించడం తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని పేర్కొన్నారు. 2014 ఫిబ్రవరి 18న పార్లమెంటులో ప్రవేశపెట్టిన తెలంగాణ బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతు ఇవ్వడం వల్లే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అనాడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ..ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు..కు ప్రతిపక్ష నాయకురాలిగా సుష్మా స్వరాజ్ బలమైన మద్దతు ఇచ్చారని, బిల్లు ఆమోదం పొందడంలో బీజేపీ సహకారం కీలకమైందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలు ఆకాంక్షి ంచిన తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్ యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు నిమ్మల నాగరాజు, సిరిపురం శ్రీలతశ్రీనివాస్, నలవాల తిరుపతి, జుంబర్తి దివాకర్, మ్యాదరి అశోక్, ఓరుగంటి చందు, దురిశెట్టి మమత, డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల, కొక్కు గంగాధర్ ఆముద రాజు, గుంటుక సదాశివ్, మరిపెల్లి సత్యం, పిండేరు భానుప్రియ, ఇట్యాల రాము, గాదాసు రాజేందర్, కొప్పు భాస్కర్, గర్వందుల రమేష్, కాశెట్టి తిరుపతి, ముద్దం నాగరాజు, మేడిపల్లి పుష్పారెడ్డి, చెన్నడి మధురిమ, సింగం పద్మ, మామిడల కవిత, దూరిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓ భవన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జగిత్యాల టిఎన్జిఓ జిల్లా శాఖ కార్యాలయం లో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి గారి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, మమత, రాజశ్రీ, పవిత్ర, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హరి ప్రసాద్, అరుణ్ కుమార్, సుమన్, భూమయ్య, శ్రీనివాస్, హన్మంత రెడ్డి, విశ్వనాథం, ప్రకాష్, యాకూబ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, భాగ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు చేయూత

**30 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి**

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన నిరుపేద ప్రతిభా గల విద్యార్థులైన నేత గిరి సంజన, రాజు దీపక్ ల ట్రిబుల్ ఐటీ చదువు కోసం అబుదాబిలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులంతా కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించగా మంగళవారం పాత్రికేయుడు శ్రీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మాజీ సర్పంచ్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, నాయకులు జక్కుల ప్రసాద్, మహేందర్ గౌడ్, అన్నవేని వేణు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్ ఉన్నారు.

## మంత్రి అజారుద్దీన్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్ అజారుద్దీన్ మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . అనంతరం జగిత్యాల నియోజకవర్గానికి మైనార్టీ లోన్స్ యూనిట్లు,మైనార్టీ లకు కుట్టు మిషన్ యూనిట్ల సంఖ్య ను పెంచాలని జగిత్యాల పట్టణంలో ఉర్దూగర్ అభివృద్ధి కి,హజ్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని ,ఉర్దూ మీడియం బోధనకు టీచర్ల కొరత లేకుండా ఉర్దూ టీచర్ల నియామకం చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంట డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు ఉన్నారు.

## విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి వికారాబాద్ అదనపూ కలెక్టర్ వెంకటాచారి క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్ కుమార్ చేతులమీదుగ విశ్వకర్మ యువత అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో తన వాక్చాతుర్యంతో యువకులను అందర్నీ ప్రేరేపిస్తూ ముందుకు సాగుతున్న కోరుకంటి సాయి కృష్ణ విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు తీసుకున్న సందర్భంగా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాయి కృష్ణ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి పడాల నరేష్, ముఖ్య సలహాదారుడు కొత్త పెల్లి రఘు, ఉపాధ్యక్షులు పోనగంటి రంజిత్, గాజోజు సంతోష్, కార్యవర్గ సభ్యులు బొమ్మెన వంశీ, మ్యాడారపు అంజయ్య, బొమ్మెనా గణేష్, మ్యాడారపు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు




## జగిత్యాలలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**పారిశుధ్య కార్మికులకు మల్టీ పర్పస్ కిట్ల పంపిణీ**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండలానికి చెందిన పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం తరపున మల్టీ పర్పస్ వర్కర్స్ కిట్లను పంపిణీ చేశారు.స్థానిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అజారుద్దీన్,జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఈ కిట్లను అందజేశారు.గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు.వారి రక్షణ, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అత్యాధునిక కిట్లను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి,ఆర్డీవోతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ ,ఇతర ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.రాష్ట్ర పండుగ రోజున తమ సేవలను గుర్తించి ఇలాంటి కిట్లు అందజేయడంపై పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి అజరుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంత్రివర్యులకు పూల మొక్కని అందజేసి స్వాగతం పలికారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షురాలు అరుణ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రాష్ట్ర అవతరణ వేడుకలు జగిత్యాల జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీఎన్జిఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేధర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ , ట్రస్మా,అధ్యక్షులు వకీల్ , పెన్షనర్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్, మహేముద్,సాయిబాబ,నాల్గవ తరగతి ఉద్యోగ జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ, కోశాధికారి,చిర్ర సతీష్ కుమార్, పిల్ల శ్రీనివాస్, భాగ్య, సృజన, రామదేవి, శాంత, అరుణ, షేవకత్, సుమన్, జల, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ. నిర్వహించారు..జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ అధికారులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడంలో సమిష్టిగా పనిచేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ఎ ఓ శశి కళ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు, ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 10 మంది పోలీస్ అధికారులకు సేవా పథకాలు..

**ఎంపికైన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన "సేవా పథకం"లకు ఎంపికైన జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని తెలిపారు. ప్రజలకు చట్టపరిధిలో సేవలందించడంతో పాటు ఉన్నతమైన విలువలతో విధులు నిర్వహించడం ద్వారా ప్రజల ప్రశంసలతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా లభిస్తుందన్నారు.పోలీస్ శాఖలో విశేష సేవలందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్టాత్మక పథకాలకు ఎంపిక కావడం గర్వకారణమని, ఈ అవార్డులు ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విధుల్లో రాణించి పొందిన పతకాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలిచిపోతాయని ఎస్పీ తెలిపారు.సేవా పథకానికి ఎంపికైన అధికారులు అరీఫ్ అలీ ఖాన్ - ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీఎస్‌బీ, జగిత్యాటి. సూర్య ప్రకాష్ - ఏఆర్ఎస్ఐ, డీఏఆర్, జగిత్యామొహమ్మద్ అబ్దుల్ కలీమ్ - హెడ్ కానిస్టేబుల్1953, మల్లాపూర్ పోలీస్ స్టేషన్. పీ. రాజయ్య - హెడ్ కానిస్టేబుల్93, సారంగాపూర్ పోలీస్ స్టేషన్ఆర్. నర్సింగ రావు - హెడ్ కానిస్టేబుల్2143, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్‌బీ అటాచ్‌మెంట్) సీహెచ్. శేఖర్ - హెడ్ కానిస్టేబుల్1696, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆర్. శేఖర్ - హెడ్ కానిస్టేబుల్21, డీసీఆర్‌బీ, జగిత్యాఎ. శ్రీనివాస్ - ఏఆర్ హెడ్ కానిస్టేబుల్2869, డీఏఆర్, జగిత్యా



ఎం. కిరణ్ కుమార్ - పోలీస్ కానిస్టేబుల్567, బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ (సీఎంఎస్ అటాచ్ మెంట్)10. కె. జలపతి - పోలీస్ కానిస్టేబుల్2076, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్‌బీ అటాచ్ మెంట్)పథకాలకు ఎంపికైన అధికారులకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎస్పీ శుభా కాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షి ంచారు.

## ఉద్యోగులకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర అవతరణ దినోత్సవం

పి.ఆర్.సి పై ప్రకటన చేయకపోవడం పట్ల ఎస్టియు ఆగ్రహం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




పిఆర్సి , పెండింగ్ డి ఏ లపై ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారేమో అని ఆశపడ్డ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశకు లోనయ్యారని స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జిల్లా శాఖ ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు చేసిన త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని పునరుద్ఘాటించారు.. రాష్ట్ర ఏర్పాటు ద్వారా నిరుద్యోగం దూరం అవుతుందని, జీతాలు, వసతులు మెరుగవుతాయని ఆశపడ్డ ఉద్యోగుల్లో నిరాశ ఎదురు కావడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రం ఏర్పాటై ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం దురదృష్టకరం అన్నారు..ఉద్యోగుల దుస్థితి మారకపోవడంపై వారు పెదవి విరిచారు... ఉద్యోగులకు చెప్పకుండా, కనీస మార్గదర్శకాలు లేని ఆరోగ్య కార్డుల కోసం మే నెలలోనే నేరుగా సమ్మతి లేకుండా బలవంతంగా మూలవేతనం లో 1.5 శాతం కోత విధించడం సహేతుకం కాదన్నారు.. నెల జీతంలో కోత విధిస్తూ ఉచిత ఆరోగ్య కార్డులు అని ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఆరోగ్య కార్డుల విషయంలో ఉద్యోగులకు ఐచ్ఛికం ఇవ్వాలన్నారు.. కోత విధించడంలో ఉన్న తొందర సమస్యల పరిష్కారంలో చూపించకపోవడం శోచనీయం అన్నారు. ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి గారే అతి త్వరలో పిఆర్సి నివేదిక తెప్పించుకుంటాం, అమలు చేస్తాం అని మాట ఇచ్చి ఇంత ఆలస్యం చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం సమాజంలో ఒక భాగమేనని ఉద్యోగుల సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదేనని , న్యాయంగా, ధర్మంగా ఇవ్వాల్సిన పి ఆర్ సి , డి ఏ బకాయిలు, జిపిఎఫ్ బకాయిలు పెండింగ్ లో ఉంచడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు ఉద్యమ బాట పట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు..జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శి లు ఉన్నారు...

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన నర్సింగాపూర్ విద్యార్థినిని సన్మానించిన సర్పంచ్ వంశీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం జలపతి రెడ్డి కుమార్తె గడ్డం జస్మిత బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జస్మిత సాధించిన ఈ విజయానికి గుర్తింపుగా నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం,పురప్రముఖులు ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో శ్రమించి ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.జస్మిత ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడుతూ,ఆమె తండ్రి జలపతి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జస్మితకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## అండర్11 క్రికెట్‌లో ప్రతిభ చాటిన ముస్కు సిద్ధార్థ్ రెడ్డి

భారత మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా క్రీడా రంగంలో మరో యువ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి కుమారుడు ముస్కు సిద్ధార్థ్ రెడ్డి అండర్ 11 క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. చిన్న వయస్సులోనే క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తు క్రికెట్ స్టార్‌గా ఎదుగుతున్న సిద్ధార్థ్ రెడ్డిని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని యువ క్రీడాకారుడిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర సాధనతో ముందుకు సాగితే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.క్రీడలపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెంచుకున్న తన ఆటతీరుతో కోచ్‌లు, క్రీడాభిమానుల ప్రశంసలు అందుకుంటున్నాడు. అద్భుత బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్‌తో ఇప్పటికే పలువురు ఎంపికదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు.భారత క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం పొందడం సిద్ధార్థ్ రెడ్డికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రికెటర్‌గా ఎదిగి జగిత్యాల పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టాలని స్థానికులు ఆకాంక్షి ంచారు.

## బీర్పూర్ మండలంలో మిన్నంటిన తెలంగాణ అవతరణ సంబురాలు!

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రకాష్ మరియు ఎంపీడీవో భీమేష్, ఎంపీఓ మధుసూదన్ గారు జెండా ఆవిష్కరణ చేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి తిరుపతి, ఏఈఓ లు వినోద్, శిరీషల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రెవెన్యూ కార్యాలయం లో రెవెన్యూ అధికారులు సుజాత, రాహుల్ లు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజు, ల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు."తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అన్ని రంగాలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. సాగునీరు, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాలతో గ్రామాలు పచ్చబడ్డాయి. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. స్వరాష్ట్రంలో సాధిస్తున్న ఈ ప్రగతి ప్రతీ ఇంటికీ చేరుతోంది." అని వారు వివరించారు,ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో నిరంతరం శ్రమిస్తూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య (సఫాయి) కార్మికులను అధికారులు అభినందించారు. వారికి ప్రత్యేకంగా శానిటైజేషన్ మెటీరియల్స్ మరియు పరిశుభ్రతకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో భీమేష్, ఎంపీఓ మధుసూదన్, ఏవో తిరుపతి, ఏఈఓలు వినోద్, శిరీష, రెవెన్యూ అధికారులు సుజాత, రాహుల్, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎందరో బలిదానాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ

వేములవాడ, ప్రభాతవార్త:



ఎందరో బలిదానాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ సిద్ధించిందని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, దైత కుమార్, విద్యా సాగర్, కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన సంటి సుగుణ, పులి బాలేశం ప్రమాదవశాత్తు ఈతకు వెళ్లి మృతిచెందిన మల్యాల అజయ్ కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు, బాధిత కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి, ఈసారి శ్రీనివాస్, పులి సత్యం, చంటి ప్రసాద్, భూమయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడుల వైపు బడిబాట....

హనుమాజీపేటలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్‌రావు, గ్రామ సర్పంచ్ జంకె మధు కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, డిజిటల్ బోధన వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. గత విద్యాసంవత్సరంలో పాఠశాల పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో గుర్తింపు పొందిందన్నారు. సర్పంచ్ జంకె మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ, విద్యార్థుల ప్రవేశాల పెంపునకు గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చందుర్తి / ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ జెండా గద్దె వద్ద మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, మండల ఉపాధ్యక్షుడు మట్కా మల్లేశం, సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్, ఎగమంటి శ్రీనివాస్ రెడ్డి, మోత్కుపల్లి రాజశేఖర్, రాజేశం, మర్రి రాజు, జలగం శ్రీనివాస్, పొన్నల మహేందర్, ఏనుగుల మహేందర్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మహానేత కేసీఆర్

మేడిపల్లి వివేక్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ, ఆస్ట్రియా బీఆర్ఎస్ అధ్యక్షుడు మేడిపల్లి వివేక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోట్లాది మంది తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత కె. చంద్రశేఖర్ రావు అని కొనియాడారు.తెలంగాణ ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపిస్తూ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించి, అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కేసీఆర్ దూరదృష్టి, నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన కేసీఆర్ రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సదుపాయాలు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని, పలు రాష్ట్రాలు వాటిని ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసులు కూడా రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించే దిశగా పనిచేస్తున్నారని, ఆస్ట్రియాలో బీఆర్ఎస్ కార్యకలాపాల ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేందుకు కృషి చేస్తున్నామని వివేక్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న పరిస్థితులతో పోలిస్తే రాష్ట్రం అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందని, ఆ అభివృద్ధి వెనుక కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు మరింత బలమైన తెలంగాణను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేడిపల్లి వివేక్ రెడ్డి పేర్కొన్నారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు.

## తెలంగాణ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

తెలంగాణ చౌక్ లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన లో అమరులు వారి ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం జూన్ 2న అవతరించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ తెలంగాణ చౌక్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆవిష్కరించి అనంతరం పార్టీ నేతలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణని అభివృద్ధి చేయాలని పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగంగా కేసీఆర్ నిలిపారని రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక పరిస్థితి తిరోగమనం బాట పట్టిందన్నారు. ఆంధ్రపాలకులు మళ్లీ నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో ఆంధ్ర పాలకులు పావులు కదుపుతున్నారని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర పాలకుల చేతిలో పెట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాల సన్నద్ధతపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

వార్డు అధికారులకు కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు డివిజన్ వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ అధికారులను ఆదేశించారు.మంగళవారం వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈసారి ఋతుపవనాల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. డివిజన్ల పరిధిలోని కాలువల్లో పూడికతీత పనులు వేగవంతం చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగరంలోని ఉపరితల జలాశయాలను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు టెయిల్ఎండ్ ప్రాంతాల్లో తరచుగా క్లోరిన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణ గడువు ఈ నెల 12తో ముగియనున్న నేపథ్యంలో జూన్ 4, 6, 8, 10 తేదీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వార్డు సభల ద్వారా ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.నగర పాలక సంస్థకు చెందిన ఆస్తులను గుర్తించి పూర్తి స్థాయిలో నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్, కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, ఆర్వో ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

ఉత్సాహంగా పాల్గొన్న పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. గ్రంథాలయాల్లో నిరుద్యోగులకు, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తున్నామని, పాఠకులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 3వ వార్డు సభ్యులు మొలుగూరి కమల్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. గఫార్, గ్రేడ్3 లైబ్రేరియన్ బి. కవిత, సిబ్బంది యూనుస్ ఖాద్రి, సి.హెచ్. స్వరూప, పర్వీన్ బేగంతో పాటు నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, పాఠకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరించాయి

అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా నెరవేరని హామీలు

పెద్దకాల్వలలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో

ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు విస్మరించడం తగదని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ ధ్వజమెత్తారు. పెద్దపల్లి పెద్దకాల్వలలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య యాదవ్ జాతీయ జెండా, పార్టీ జెండాను ఎగురవేసి, స్థానిక ఉద్యమకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఉద్యమకారుల బతుకులు మారుతాయని ఆశించామని, కానీ పాలకుల నిరక్ష ్యం వల్ల వారికి నేటికీ సరైన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలంతో పాటు నెలవారీ పెన్షన్ ఇస్తామని నమ్మబలికిన ప్రస్తుత ప్రభుత్వం గద్దెనెక్కి మూడేళ్లు గడుస్తున్నా పైసా సాయం చేయలేదని విమర్శించారు. భవిష్యత్తులో ఉద్యమకారుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించి వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేన ప్రతినిధులు హారికరావు, బొల్లం భూమేష్, శంకరయ్య గౌడ్, హనుమాన్లు, మహేష్, లక్ష్మయ్య, నరసింగం, తిరుపతి, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

